11 . 09. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 104 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## ఎన్ని ప్రభుత్వాలు మారిన బీసీల తలరాత మారడం లేదు

- ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి
- వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్



## సంజయన్నా.. థ్యాంక్యూ వెరీమచ్

- మీ సాయం మరువలేనిది
- కేంద్ర మంత్రిని కలిసి ధన్యవాదాలు చెప్పిన గ్రూప్ 1 అభ్యర్థులు



## అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ.

- ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 10:** అణచివేత.. దమనకాండలపై ఎగురవేసిన ధిక్కార పతాక చాకలి ఐలమ్మ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆమె చిత్రపటానికి

## ముమ్మరంగా వరద సహాయక చర్యలు



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** ఇటీవల రాష్ట్రంలో ప్రధానంగా కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో కురిసిన భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో చేపట్టిన సహాయక చర్యలను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో భారీ వర్షాలతో జరిగిన నష్టం, ఇప్పటివరకు తీసుకున్న సహాయక చర్యలపై ఆయా శాఖల వారీగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, రాష్ట్ర ప్రకృతి విపత్తుల నిర్వహణా విభాగం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సుల్తానియాతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల చాలా వరకు ప్రాణ, ఆస్తి నష్టం తగ్గిందని అన్నారు. సహాయక పనులను మరింత వేగవంతం చేయాలని

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

- అందుకే మన రాజ్యాంగం పట్ల మేం గర్విస్తున్నాం
- గవర్నర్ల కేసు సందర్భంగా చీఫ్ జస్టిస్ ఆసక్తికర వ్యాఖ్య

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10( వెలుతురు):** సుప్రీంకోర్టు బిల్లులను గవర్నర్లు పెండింగ్‌లో పెట్టే అంశాన్ని విచారిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రస్తావించింది. బుధవారం సుప్రీంకోర్టులో ఏప్రిల్ 12న ఇచ్చిన ఉత్తర్వులపై విచారణ జరిగింది. రాష్ట్రాల్రు

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టాలి

- అత్యవసరంగా స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం
- మెహిదీపట్నం వద్ద స్కై వాక్ ప్రాజెక్ట్
- రాజీవ్ రహదారిలో ఔటర్ వరకు ఆరులేన్ల విస్తరణ
- లంగర్‌హౌజ్‌లో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం
- రాజ్‌నాథ్ సింగ్‌తో కీలక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ
- రక్షణశాఖ భూములు బదిలీ చేయాలని కోరిన సిఎం రేవంత్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్10( వెలుతురు):** ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. కంటోన్మెంట్‌లో రహదారి విస్తరణ, రక్షణశాఖ భూముల బదలాయింపుపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై



చర్చించారు. ముఖ్యంగా, తెలంగాణలో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన రక్షణ శాఖ భూములను బదలాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి స్కైవేలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం అత్యవసరం అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుల

## సంచార జాతులు రాజకీయంగాఎదగాలి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**బషీర్ బాగ్ వెలుతురు 10 సెప్టెంబర్ :** తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం ఆధ్వర్యంలో. రవీంద్రభారతిలో తెలంగాణ విముక్త జాతుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఒకలాభరణం తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం మంచి తరాన్ని నిర్మించడానికి విద్యకి ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వెల్లడించారు. మన జాతి బిడ్డలకు మంచి చదువులు నైపుణ్యాలు అందించి... ఉద్యోగ అవకాశాలు

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించనున్న ముర్ము

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 10( వెలుతురు):**

ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు చేపట్టేందుకు ముహూర్తం ఖరారు అయిందని తెలుస్తోంది. ఈనెల 12వ తేదీన సీపీ రాధాకృష్ణన్



## అవినీతి సొమ్మును కక్కిస్తాం

- రాజకీయ కక్షసాధింపులకు తావు లేదు
- మీడియాతో మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ,సెప్టెంబర్10( వెలుతురు):** కాళేశ్వరం ప్రాజెక్టు, ఈ- కారు రేస్, ధరణిలో దోచుకున్న సొమ్మునంతా కక్కిస్తాం... పేదలకు అందిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతి సొమ్మును రాబడతామని అన్నారు. బిఆర్ఎస్ నేతలు అవినీతిలో రాజ్యమేలారని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు.. పక్క రాష్ట్రంలో మాజీ మంత్రులు ఎంపీ, ఎమ్మెల్యేలు అరెస్ట్ అవుతున్నారని తెలిపారు. ఇక్కడ అరెస్టులు లేవని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఖూనీ చేసింని ఆరోపించారు.



## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

- సమీక్షా సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**



అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఉంటుందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

## నేపల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు



### మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీకి బాధ్యతలు

### జెన్-జెడ్ ఉద్యమకారులు మొగ్గు

**ఖాట్మండ్, సెప్టెంబర్10( వెలుతురు):** కల్లోల నేపాల్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగున్న నేపథ్యంలో తాత్కాలిక సారథిని ఎన్నుకునేందుకు అక్కడి యువత ముమ్మర చర్చలు జరుపుతోంది. ఈ క్రమంలో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు జెన్-జెడ్ ఉద్యమకారులు మొగ్గుచూపినట్లు- తెలుస్తోంది. తాత్కాలిక సారథిగా బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె కూడా సిద్ధంగా ఉన్నట్లు- సమాచారం. అవినీతికి

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

- ఆడని సినిమాకు విజయోత్సవాలా?,
- రైతులు,ప్రజల సమస్యలు పట్టని చంద్రబాబు,
- అబద్దాలను అప్పగించడంలో చంద్రబాబు దిట్ట
- అనంతపురం సభపై జగన్ విమర్శలు


**అమరావతి,సెప్టెంబర్ 10(వెలుతురు):**



కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా అని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ అనే.. అట్టర్ ఫ్లాప్ అయిన సినిమాకు బలవంతపు విజయోత్సవాలు జరుపుతున్నారు. అనంతపూర్‌లో ఇవాళ ఇదే చెప్పచోతున్నారని మండిపడ్డారు. చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి. కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు అని సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో జగన్ మాట్లాడుతూ .... సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అని ప్రజలకు అర్థమైంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన అడ్వర్-టైజ్‌మెంట్.. ఇది ఏ లెవల్ మోసమో.. వాళ్ల అనుకూల మీడియాలో వచ్చిన

## సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

- ప్రజల జీవన ప్రమాణం పెరగాలన్నదే తమ లక్ష్యం
- సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం
- జగన్ కుటిల రాజకీయాలను సహించేది లేదు
- రప్పా..రప్పా అంటూ రాజకీయంచేస్తు ఊరుకోం
- రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం
- కూటమి ప్రభుత్వంతో ఎపికి మహర్దశ
- అనంత సభలో సిఎంచంద్రబాబు నాయుడు



**అనంతపురం,సెప్టెంబర్ 10( వెలుతురు):**

సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు.. ప్రజల జీవన ప్రమాణం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దసరా రోజున



## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

- గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలకు చెక్ పెట్టాం
- అనంత సభలో డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్

## బిజెపిని నాశనం చేసే కుట్రలు

- రాష్ట్ర కార్యవర్గంలో కిషన్ రెడ్డి అనుచరులు
- పార్టీ పెద్దల ఆశీర్వాదం ఎప్పుడూ తనకే
- ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసేది లేదన్న రాజాసింగ్



(మొదటి పేజీ తరువాయి..)

## ఎన్ని ప్రభుత్వాలు మారిన బీసీల తలరాత మారడం లేదు

**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**

ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని పోరాటాలు చేసినా బీసీ కులాలోని ప్రజల బతుకులు మాత్రం మారడం లేదని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. చాకలి అయిలమ్మ చూపిన తెగువను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక రిమ్స్ ఆసుపత్రి వద్ద బుధవారం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, రజక సంఘం నాయకులతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనాడు చాకలి ఐలమ్మ చూపిన తెగువ, పోరాటపటిమా తెలంగాణ యావత్ ప్రజానీకానికి, తెలంగాణ సాయిధ పోరాటానికి ఊపిరినిచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ తలరాతలు మారుతాయని రాష్ట్ర సాధన పోరాటంలో ముందు వరుసలో ఉన్న బీసీలు, ఎన్నో ప్రాణ త్యాగాలు చేశారని, కానీ రాష్ట్రం వచ్చిన బీసీ చేతి వృత్తి కులాలు కష్టాల్లోనే ఉన్నాయని అన్నారు. వర్ధంతి, జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడంతో పాటు తెలంగాణలోని 33 జిల్లాల్లో చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం నాయకులు, రజక సంఘం నాయకులు, బిజెపి నేతలు పాల్గొన్నారు.. కార్యక్రమంలో బిసి సంఘ నాయకులు చిక్కాల దత్తు సంతోష్. వినోద్ భరత్ భారతీయ జనతా పార్టీ నాయకులు ఆదినాథ్ లాలామున్న రఘుపతి సచిన్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

## ముమ్మరంగా వరద సహాయక చర్యలు

ఇప్పటివరకు పరిహారాలను విడుదల చేయకపోతే వాటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు. ఏ ఒక్క బాధితుడు పరిహారం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, రోడ్ల మరమ్మతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాలతో తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాలకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం జరిగిన జిల్లాలకు రూ.5 కోట్లను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సహాయక చర్యలను ఆయా జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకొని హైదరాబాద్ నుంచి ఆయా విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వరద సహాయానికి సంబంధించి వినియోగించిన నిధులకు యూసీలను కేంద్రానికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సమావేశంలో మంత్రిగారు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 13వ తేదీలోగా ఆయా విభాగాలు యూసీలను సమర్పించాలని ఆదేశించారు. అల్పపీడనం కారణంగా వచ్చే రెండు రోజులపాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, పంచాయితీరాజ్, హెల్త్, మున్సిపల్, ఆర్%డ%బి,విద్యుత్ తదతర శాఖల ఉన్నతాధికారులు పాల్గోన్నారు.

### జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సమీక్ష

నిజమైన జర్నలిస్టులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, ఐ%డ%పిఆర్ స్పెషల్ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సీపీఆర్వో జి. మల్సూర్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా అక్రిడిటేషన్ పాలసీ, జర్నలిస్ట్‌ల హెల్త్ పాలసీ, జర్నలిస్టుల అవార్డులు, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి హైపవర్ కమిటీ తదతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ అంశాలపై కార్మిక, ఆరోగ్య, హోం, ఆర్థికశాఖ అధికారులతో త్వరలో మరోసారి సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

## సంజయన్నా.. థ్యాంక్యూ వెరీమచ్..



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**

గ్రూప్ 1 ఫలితాలను రద్దు చేస్తూ హైకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించిన నేపథ్యంలో గ్రూప్ 1 కు చెందిన పలువురు అభ్యర్థులు బుధవారం రోజున హైదరాబాద్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిశారు. నిరుద్యోగుల పక్షాన అనునిత్యం అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించినందుకు ప్రత్యేక క్రుతజతలు తెలిపారు. బండి సంజయ్ కు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సంజయన్నా థ్యాంక్యూ వెరీమచ్. గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన మీరందించిన సహకారం, చేసిన పోరాటాలు మరువలేనివి. అశోక్ నగర్ చౌరస్తా వద్ద మీరు చేసిన ఆందోళన మాకు ఎంతో స్ఫూర్తినిచ్చింది. కేంద్ర మంత్రిగా ఉంటూ ఎన్ని విమర్శలు వచ్చినా లెక్క చేయకుండా నిరుద్యోగుల పక్షాన నిలబడి పోరాడారు. హైకోర్టులోనూ న్యాయ పోరాటానికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించారు. గ్రూప్ అభ్యర్థులతోపాట నిరుద్యోగులంతా మీకు ఎప్పటికీ రుణపడి ఉంటాం"అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా వెనక్కు తగ్గకుండా పోరాడిన గ్రూప్ 1 అభ్యర్థులను బండి సంజయ్ అభినందించారు. నిరుద్యోగులకు న్యాయం చేసే విషయంలో ఎప్పుడూ ముందుంటానని, భవిష్యత్తులోనూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

### అణచివేతపై ధిక్కార పతాక చాకలి ఐలమ్మ.

పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి... నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు ఐలమ్మ అని సీఎం అన్నారు. సమ్మక్క.. సారక్క...చాకలి ఐలమ్మల స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించామని సీఎం గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

## పొరుగుదేశాల్లో ఏం జరుగుతందో చూడండి

రూపొందించి బిల్లును క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును నిర్ణయిస్తూ సుప్రీంకోర్టు ఈ ఉత్తర్వులను ఇచ్చింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు భారత రాజ్యాంగాన్ని ప్రస్తావిస్తూ.. ప్రజా ప్రాముఖ్యత లేదా ఏ విధంగానైనా ప్రజల్ని ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహా కోరే హక్కును నిర్వచించింది. 'మన రాజ్యాంగం పట్ల మేమే గర్విస్తున్నాము' అని ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ అన్నారు. మన పొరుగు దేశాల్లో ఏం జరుగుతుందో చూడండి, నేపాల్ పరిస్థితిని చూశామని సీజేఐ అన్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత చేస్తు హింసాత్మక ఆందోళనల్ని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. బంగ్లాదేశ్ కూడా ఇలాంటివే జరిగాయని జస్టిస్ విక్రమ్ నాథ్ జోక్యం చేసుకున్నారు. గతేడాది బంగ్లాదేశ్‌లో హింసాత్మక అల్లర్ల కారణంగా, షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేసి, భారత్ పారిపోయి వచ్చారు. ఒక నెలకు పైగా బిల్లులను రిజర్వ్ చేసే విషయంలో గవర్నర్లను సమర్థిస్తూ సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించిన తర్వాత సుప్రీంకోర్టు నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన బిల్లుల్లో 90 శాతం ఒక నెలలోపే గవర్నర్లు క్లియర్ చేస్తారని తుషార్ మెహతా కోర్టుకు వెల్లడించారు. 1970 నుంచి 2025 వరకు 20 బిల్లులు మాత్రమే రిజర్వ్ చేయబడ్డాయని కోర్టుకు తెలియజేశారు. అయితే, ఈ గణాంకాలను తాము పట్టించుకోమని న్యాయమూర్తులు అన్నారు. తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి, ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన 7 బిల్లులను రిజర్వ్ చేయడంతో డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో న్యాయస్థానం తనకు గడువు నిర్దేశిరచడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు.

### హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలకు

# చెక్ పెట్టాలి

నిర్మాణానికి రక్షణ శాఖ ఆధీనంలో ఉన్న భూములను రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరారు. ముఖ్యంగా, మెహదీపట్నం రైతుబజార్ వద్ద స్కై వాక్ నిర్మాణానికి భూమి అవసరమని, దీనివల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయని చెప్పారు. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మరో ముఖ్యమైన అంశం రాజీవ్ రహదారి విస్తరణను కూడా ప్రస్తావించారు. హైదరాబాద్–కరీంనగర్–రామగుండంలను కలిపే ఈ రహదారిలో, ప్యాకేజీ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల రక్షణ శాఖ భూమి అవసరమని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని వివరించారు. వీటితో పాటు–, తెలంగాణలో సైనిక్ స్కూల్ ఏర్పాటుపైనా ఈ సమావేశంలో చర్చ జరిగినట్లు– సమాచారం.లంగర్‌హౌజ్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం 98.20 ఎకరాల రక్షణశాఖ భూములు తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. మూసీ, ఈసీ నదుల సంగమం సమీపంలో 'గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ–' నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిలుస్తుందని పేర్కొన్నారు. గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం నిర్మిస్తామన్నారు. చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ఘాట్లు–, శాంతి విగ్రహం, మ్యూజియం ఏర్పాటు చేస్తామని రాజ్‌నాథ్ సింగ్‌కు సిఎం తెలిపారు. సీఎం వెంట పలువురు తెలంగాణ ఎంపీలు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు. రాజ్ నాథ్ సింగ్‌తో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులకు ఊతమిస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుంటే అణచివేత, దమనకాండపై చాకలి ఐలమ్మ ధిక్కార పతాకాన్ని ఎగురవేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. తెలంగాణ గడ్డపై దొరల అహంకారానికి, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా 80 ఏళ్ల క్రితమే జంగ్ సైరన్ ఊదిన యోధురాలు అని తెలిపారు. సమ్మక్క, సారలమ్మ, చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించినట్లు గుర్తుచేశారు.

## నేపల్‌లో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కసరత్తు

వ్యతిరేకంగా నేపాల్‌లో కొనసాగుతున్న ఉద్యమం హింసాత్మక ఘటనలకు దారితీయడంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో కొత్త సారథిని ఎన్నుకునేందుకు జనరేషన్–జెడ్ ఉద్యమకారులు ప్రయత్నాలు చేస్తున్నారు. దాదాపు 5వేల మంది బుధవారం వర్చువల్‌గా సమావేశమై మంతనాలు జరిపారు. కాఠ్‌మాండూ మేయర్ బాలెన్ షాను తొలుత పరిగణనలోకి తీసుకున్నప్పటికీ ఆయన నుంచి స్పందన రాలేదని తెలిసింది. దీంతో మాజీ చీఫ్ జస్టిస్ సుశీలా కర్కీ వైపు 'జెన్–జెడ్' ప్రతినిధులు మొగ్గుచూపినట్లు– నేపాల్ మీడియా వెల్లడించింది. బాధ్యతలు స్వీకరించేందుకు కర్కీ సిద్ధమైతే.. తొలుత ఆర్మీ చీఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్‌తో భేటీ– కావాల్సి ఉంటు–ంది. ఆ తర్వాత అధ్యక్షుడు రామ్‌చంద్ర పౌడెల్ ఆమోదం పొందాల్సి ఉంటు–ందని అక్కడి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సుశీలా కర్కీ (72)కి నేపాల్ చరిత్రలో ప్రముఖ స్థానం ఉంది. తొలుత ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత న్యాయవ్యవస్థలో అడుగుపెట్టారు. నిర్భయంగా, సమర్థంగా విధులు నిర్వర్తిస్తూ అవినీతి మరకలేని వ్యక్తిగా పేరు సంపాదించుకున్నారు. 2009లో సుప్రీంకోర్టులో అడుగుపెట్టి.. శాశ్వత న్యాయమూర్తిగా నియమితుల య్యారు. 2016లో తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత రాజ్యాంగ మండలి సిఫార్సు మేరకు చీఫ్ జస్టిస్‌గా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టి.. నేపాల్ తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా రికార్డు సృష్టించారు. నేపాల్‌లో గత రెండు రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు ముగ్గురు పోలీసులు సహా 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు– అధికారులు వెల్లడించారు. మరో 633 మంది గాయాలపాలైనట్లు– తెలిపారు. ఆందోళనల్లో గాయపడిన నేపాలీ కాంగ్రెస్ చీఫ్, మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా, ఆయన భార్య, విదేశాంగ మంత్రి అర్జు రాణా దేవ్‌బాలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం వీరు కోలుకుంటు–న్నట్లు– తెలిసింది. నేపాల్‌లో ఆందోళనలు అదుపులోకి రాకపోవడంతో సైన్యం నిరవధిక కర్ఫ్యూ విధించిన సంగతి తెలిసిందే.

## సూపర్ సిక్స్ ఓ అట్టర్ ఫ్లాప్ సినిమా

అడ్వైర్–టైజ్‌మెంట్లను చూడండి. 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది. మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి.. కనిపించడం లేదు. క్యాంటీన్లను ఇప్పుడు కొత్తగా సూపర్‌సిక్స్‌లో చేర్చారు. ఎన్నికలకు ముందు జగన్ ఇచ్చిన హామీలతో పాటు– అదనంగా ఇస్తానని చంద్రబాబు వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్‌కు ఈరోజు సూపర్ సిక్స్ పొంతన లేదు. ఇప్పుడు ఇచ్చేది కాకుండా రైతులకు అదనంగా రూ.20వేలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కింద ఆంక్షలు లేకుండా ప్రతీ బిడ్డకు రూ.15వేలు ఇస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఏ ఊరికి పోవాలన్నా ఉచితం అని చెప్పారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. గతేడాది ఎన్ని ఇచ్చారు. ఇప్పటి వరకు ఎన్ని ఇచ్చారు. ఆడబిడ్డ ధి పేరుతో నెలకు రూ.1500 ఇస్తామని హామీ ఇచ్చారు. రెండేళ్లలో ప్రతీ మహిళకు 36వేలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి కింద రెండేళ్లలో ఒక్కో నిరుద్యోగికి రూ.72వేలు బాకీ పడ్డారు. 50 ఏళ్లు దాటిన మహిళలకు గతేడాది 48వేలు, ఈ ఏడాది 48 వేలు పెన్షన్లకు ఎగనామం పెట్టారు. మేము దిగిపోయే నాటికి 66,34,742 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇప్పుడు 61,91,864 మంది పెన్షన్‌దారులు ఉన్నారు. ఇది మోసం కాదా? చంద్రబాబు అని అడుగుతున్నాను. పీఎం కిసాన్ కాకుండా అన్నదాత సుఖీభవ పేరుతో రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామన్నారు. గతేడాది, ఈ ఏడాది కలిపి రైతులకు రూ.40వేలు బాకీపడ్డారు. తల్లికివందనం కింద 15వేలు ఇస్తామన్నారు. రూ.8వేలు, 9వేలు, 13వేలు ఇచ్చిన మాట వాస్తవం కాదా అని నిలదీసారు. ఇసుక దోపిడీ నడుస్తోంది. లిక్కర్ మాఫియా నడుస్తోంది. అమరావతి పేరిట మాపియా జరుగుతోంది. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం తగ్గుతోంది. చంద్రబాబు, ఆయన మాఫియాకు ఆదాయం పెరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తోంది. ప్రజల జీవితాలు తగలబడుతుంటే.. రోమన్ చక్రవర్తి నీరోలా చంద్రబాబు ఫిడేల్ వాయిస్తున్నారు. సూపర్‌సిక్స్ పేరిట బలవంతపు సంబురాలు చేయిస్తున్నాడు. రాష్ట్ర చరిత్రలో కనివినీ ఎరుగని అధ్యాయం ఇది. చంద్రబాబు హయాంలో అప్పులు ఎగబాకాయి అని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్లలో ఇలా ఉండేదా ? మా పాలనలో రైతులు రోడ్డెక్కడం చూశారా... అని వైసిపి అధినేత వైఎస్.జగన్ ప్రశ్నించారు. తమ హయాంలో రైతులకు ఇబ్బంది అనేదే లేదు అని చెప్పారు. ఇలాంటి పరిస్థితికి.. చంద్రబాబు సిగ్గుతో తలదించుకోవాలి అని విమర్శించారు. రెండు నెలలుగా రైతులు ఎరువులు దొరక్క అగచాట్లు– పడుతున్నారని, పగలు రాత్రి తేడా లేకుండా క్యూలైన్లలో నిలబడ్డారని అన్నారు. సిఎం సొంత జిల్లా.. ఆయన నియోజకవర్గంలోనూ అదే పరిస్థితి నెలకొందన్నారు. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి దేనికని ప్రశ్నించారు. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్‌మార్కెట్‌లో స్కాంలకు గురవుతున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ.. రైతుల పక్షాన రైతులతో కలిసి ఆర్డీవోలకు అర్జీలు ఇచ్చే కార్యక్రమం చేశామన్నారు. వైసిపి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ.. పోలీసులు అణగదొక్కే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. వైసిపి నేతలకు ఎక్కడికక్కడే నోటీసులు ఇచ్చారని తెలిపారు. రైతులకు మద్దతు ఇవ్వడం తప్పా చంద్రబాబూ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా అని అడిగారు. రాష్ట్ర ప్రభుత్వం కనీస బాధ్యతలు నిర్వహించడం లేదు అని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వైఎస్.జగన్ ధ్వజమెత్తారు.

## 12న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పదవీ ప్రమాణం

15వ భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఉపరాష్ట్రపతి చేత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. అందుకోసం రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాట్లు– చురుగ్గా కొనసాగుతున్నాయి. భారత ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ దన్‌ఖడ్ రాజీనామా చేశారు. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆ క్రమంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రంగలోకి దింపారు. అలాగే ప్రతిపక్ష ఇండి కూటమి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి బి.సుదర్శన్ రెడ్డిని బరిలో దింపారు. సెప్టెంబర్ 9వ తేదీన జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ 148 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు– రాగా.. జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు– పోలయ్యాయి. ఇక బీఆర్ఎస్, బీజేడీ, ఎస్ఎల్‌డీలు ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మరోవైపు మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేయనున్నట్లు– తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర

అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి జైత్రయాత్ర మళ్లీ ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటు–కు రూ.5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు అనుకుంటు–న్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సీఎం సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లదని.. కానీ పేదల బస్తీలకు వెళ్లి ఇళ్లు కూలగొడతారని విమర్శించారు. ఉపఎన్నిక కోసం సర్వేలు చేయిస్తున్నాం.. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి బాగుంది. కొన్ని బస్తీల్లో వెనకంజలో ఉన్నాం. అందరూ కలిసికట్టు–గా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు– ఉంటే తొలగించాలి.. లేనివారివి చేర్చాలి. ఓటు– వేయకపోతే సంక్షేమ పథకాలు బంద్ చేస్తామని.. ఇళ్లు కూలుస్తామని అంటారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయట. కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో సత్తా చూపాలి. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి కూడా లేరు. మాగంటి గోపీనాథ్‌లాగే తనకూ అండగా నిలవాలని కార్యకర్తలను ఆయన సతీమణి సునీత కోరారు. గోపీనాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరమూ కలిసి పనిచేద్దామన్నారు. భారత రాష్ట్ర సమితిలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు.

## సంచార జాతులు రాజకీయంగాఎదగాలి

మెరుగుపరచాలని కోరారు. బీసీ కుల సర్వే జరిగిందని... బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసినట్లు తెలిపారు. రిజర్వేషన్లు పెరగాలని.. భవిష్యత్ లో ఈ జాతులకు న్యాయం జరగాలన్నారు. 400 కోట్ల రూపాయలు సంచార జాతుల అభివృద్ధికి ప్రకటించి.ఇప్పటికే 100 కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. 100 మంది ఎంబీసీ నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి.ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. సంచార జాతులకు ఇళ్ల నిర్మాణాలు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. సంచార జాతుల పై సర్వే జరుగుతుందని.. సర్వే ద్వారా వాస్తవ పరిస్థితులు చెప్పనున్నట్లు పేర్కొన్నారు. కుల వృత్తులు మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి జరగాలని.. ఎంత చదువుకున్న మన కుల వృత్తులు మరింత నైపుణ్యం ద్వారా ఆర్థిక స్థిర్వతం సాధించాలని కోరారు.

## అవినీతి సొమ్మును కక్కిస్తాం

రాజకీయ కక్ష సాధింపు చర్యలకు తాము పాల్పడమని, చట్ట ప్రకారమే అన్ని జరుగుతాయని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కమిటీల ప్రకారమే నిర్ణయాలు ఉంటాయని, ఒక్కో కమిటీ– రిపోర్ట్ వచ్చాక దోషులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్ – 1 రేసులో క్యాబినెట్ తీర్మానం లేకుండా విదేశీ కంపెనీలకు ఇవ్వడం.. ఎలక్టోరల్ బాండ్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చినట్టు– ఆధారాలు ఉన్నప్పుడు ఎవరు ఆపినా వారి అరెస్టులు ఆగవని ఆయన స్పష్టం చేశారు.

## బిజెపిని నాశనం చేసే కుట్రలు

**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**

బీజేపీని సర్వనాశనం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపించారు. అసలైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారికి అన్యాయం జరుగుతోందన్నారు. పార్టీలో నా మనిషి, నీ మనిషి అనే రాజకీయం నడుస్తోందని వ్యాఖ్యానించారు. కొత్త కమిటీలో 12 మంది ఒకే పార్లమెంటు సెగ్మెంట్ వాళ్లు ఉన్నారని చెప్పారు రాజాసింగ్. రాష్ట్ర కమిటీని కిషన్ రెడ్డి వేశారా? లేక రామచందర్ రావు వేశారా అని ప్రశ్నించారు. రామచందర్ రావు మంచి వ్యక్తే కానీ..రబ్బర్ స్టాంప్ అని అన్నారు. ఈ ప్లానింగ్ అంతా కిషన్ రెడ్డిదేనని విమర్శించారు. కిషన్ రెడ్డి రాజీనామా చేస్తే తాను కూడా చేస్తానని అన్నారు. కిషన్ రెడ్డి ఇండిపెండెంట్ గా పోటీ–చేయాలి. నేనూ చేస్తా..ఎవరు గెలుస్తారో చూసుకుందాం అని సవాల్ విసిరారు. రాజాసింగ్ ఎప్పుడైనా ఏక్ నిరంజన్ అని..తన వెనుక ఎవరూ లేరన్నారు .రాజీనామా చేయనని ఏం చేసుకుంటారో చేసుకోండని వ్యాఖ్యానించారు.



అధికారంలోకి వచ్చే పార్టీని పండబెట్టారని వ్యాఖ్యానించారు. ఇపుడు ఏ కార్యకర్త పనిచేయడానికి ఇష్టపడటం లేదన్నారు. తనపై పోస్టులు పెట్టిన వ్యక్తి ఎక్కడుంటాడో చూసుకోవాలని హితవు పలికారు. తన గురించి విమర్శించే వాళ్లు వాళ్ల గురించి ఆలోచించుకోవాలని సూచించారు రాజాసింగ్. తన మీద విమర్శలు చేసే అర్హత ప్రధాన కార్యదర్శి అశోక్ కు లేదన్నారు. గతంలో ఏబీవీపీ కార్యకర్తలపై కేసులు పెట్టిచ్చిన చరిత్ర అశోక్ దని చెప్పారు.నెలకు డబ్బులిచ్చి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తల గొంతుకగా తాను మాట్లాడుతున్నానని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి రాజీనామా చేస్తే.. నేను కూడా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి ఎన్నికలకు వెళ్దాం. భాజపా నాకు ఎలాంటి సహకారాలు అందించలేదు. పార్టీలో నేను ఎలాంటి పదవి ఆశించలేదు. ఇప్పుడున్న కమిటీతో రాష్ట్రంలో భాజపా అధికారంలోకి రాదు. ఈ కమిటీతో అధికారంలోకి వస్తే రాజకీయ సన్యాసం చేస్తా. పార్టీని నాశనం చేస్తున్నదెవరో మరోసారి చెబుతా.దిల్లీ పెద్దలు నాకు తరచూ ఫోన్ చేసి మాట్లాడతారు. నాకు ఎప్పటి నుంచో కేంద్రంలోని పెద్దల ఆశీర్వాదం ఉంది. వాళ్లను కలిసి పార్టీలో జరిగిందంతా చెబుతా. నేను ఎప్పటికీ భాజపా నేతనే. సెక్యులర్ వాదిని కాదు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీల్లో చేరను. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినందుకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఫోన్ చేసి తిట్టారు. నేను చేసే కామెంట్స్ పార్టీపై కాదు.. కొందరు నేతలపై మాత్రమే. కార్యకర్తలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దిల్లీ పెద్దలు పిలిస్తే వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నా అని రాజా సింగ్ తెలిపారు.

## తెలంగాణ ఆర్థిక ప్రగతి పథంలో మరో అద్భుతమైన మైలురాయి చేరుకుంది..

**- డా. రేఖా బోయలపల్లి ఉపాధ్యక్షురాలు తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ (RBI) ఇటీవల విడుదల చేసిన ఆర్థిక నివేదికలో తెలంగాణ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో నిలవడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణం. తాజా గణాంకాల ప్రకారం, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి వ్యక్తి ఆదాయం (పీసీఐ) 3.79 లక్షలకు పెరిగింది. అంతేకాకుండా రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (GSDP) 1.32 లక్షల కోట్లు పెరిగింది. ఇది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ స్థిరమైన పురోగతిని, అభివృద్ధి పథంలో కొనసాగుతున్న దిశను స్పష్టంగా ప్రతిబింబిస్తోంది. ఈ విజయానికి మూలకారణం రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకున్న ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దూరదృష్టి నాయకత్వం మరియు రాష్ట్ర ఆర్థిక, సామాజిక రంగాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిబద్ధత. మహిళా కాంగ్రెస్ తరఫున, రాష్ట్ర ప్రజలకు గౌరవం తెచ్చిన ఈ విశిష్ట విజయంపై ముఖ్యమంత్రి కి, గౌరవ ఉప ముఖ్యమంత్రి కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. ఈ విజయాలు తెలంగాణ రాష్ట్రం భవిష్యత్‌లో మరింత బలమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించడానికి పునాది కట్టినవిగా భావించాలి.

## త్రిబుల్ ఆర్ పాత అలైన్మెంట్ ప్రకారం కొనసాగించాలి సిపిఐ



**మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 10:** బుధవారం మునుగోడు మండల కేంద్రంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యంతో కలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మరియు సిపిఐ రాష్ట్ర నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు తదితరులు నల్లగొండలో నిర్వహించిన కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ముగించుకొని హైదరాబాద్ వెళుతుండగా మునుగోడులో కాసేపు ఆగి మీడియాతో చిట్ చాట్ మాట్లాడారు ప్రభుత్వం త్రిబుల్ ఆర్ పాత అలైన్మెంట్ ప్రకారం జరిగే విధంగా చూడాలని భూమి కోల్పోతున్న వారికి మార్కెట్ కంటే పది రెట్లు ఎక్కువ ఇవ్వాలని డిమాండ్ చేశారు త్రిబుల్ ఆర్ బాధితులకు సిపిఐ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఈధులకంటి కైలాసం ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ నాయకులు ఆర్ అంజయ్య చారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యం పట్ల ఆ ఇద్దరికీ గౌరవం లేదు

**- మోడీ, అమిత్ షాలపై ఖర్గే విమర్శలు**



**గాంధీనగర్,సెప్టెంబర్ 10( వెలుతురు):** భారత రాజ్యాంగాన్ని గానీ, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే ఉద్దేశం మోడీ, అమిత్‌షాలకు లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై ఖర్గే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఖర్గే గుజరాత్‌లోని జునాగఢ్‌కి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రతిపక్షాల ప్రధాన లక్ష్యం ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని కాపాడడటమే. ప్రజాస్వామ్యంలో పోరాడటం సర్వసాధారణమే. కానీ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే మా లక్ష్యం. మహాత్మాగాంధీ, సర్దార్‌వల్లభారుపటేల్ వంటి గొప్ప వ్యక్తులు జన్మించిన భూమి ఇది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన ఈ ఇద్దరు మనకు అత్యంత గౌరవనీయులు. వారివల్లే దేశం ఐక్యం ఉంది. కానీ మరో ఇద్దరు వ్యక్తులు మోడీ, అమిత్‌షా మాత్రం రాజ్యాంగం సురక్షితంగా ఉండాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కానీ కోరుకోవడం లేదు' అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి ఎన్నిలపై ఆయన స్పందించారు. 'మాకు మెజారిటీ– లేదు. అయినప్పటికీ మాకు ఉన్నన్ని ఓట్లు– వచ్చాయి' అని ఖర్గే అన్నారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలపై కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరిగిందని, దీన్ని తీవ్రమైన విషయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని ఆయన అన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మరువలేం

**- నివాళి అర్పించిన బిఆర్ఎస్ నేత కెటిఆర్**

**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు– చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెను కేటీ–ఆర్ స్మరించుకున్నారు. చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందని కేటీ–ఆర్ తెలిపారు. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు తెలిపారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం మంత్రి తుమ్మలను కలిసిన

# ది జర్నలిస్ట్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకవర్గం

### స్థలం కొనుగోలు చేసుకునేందుకు కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ నుంచి అనుమతి ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి.



**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 10:** జర్నలిస్టుల ఇళ్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకవర్గం – వ్యవసాయ, సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు కు వినతి పత్రం అందించింది. సొసైటీ అధ్యక్షుడు బ్రహ్మాండభేరి గోపరాజు నాయకత్వంలో ఉపాధ్యక్షుడు ఎం. లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి రవీంద్ర బాబు, కోశాధికారి భీమగాని మహేశ్వర్ గౌడ్, డైరెక్టర్ కమలాకరా చార్య బుధవారం వ్యవసాయ, సహకార శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావును కలసి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు – తాజా సుప్రింకోర్టు తీర్పు– ప్రస్తుత పరిస్థితులను విన్నవించారు. 1964 ఏర్పడిన %జీజనూా% ఇప్పటి వరకూ మూడు కాలనీలను ఏర్పాటు చేసుకొని వందలామంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించిందని, మరో కాలనీ ఏర్పాటు కోసం 30 ఏళ్లుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని మంత్రికి వివరించారు. అయితే ది జర్నలిస్టు కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో ఉన్న వెయ్యి మంది నాన్ అలాటిస్ జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కొనుగోలు చెయ్యడానికి జనరల్ బాడీ సమావేశంలో తీర్మానం చేశామని చెప్పారు. ప్రస్తుతం కొంత సొసైటీ నిధులు, సభ్యుల నుంచి కూడా కొంత నిధులు సేకరించి స్థలం కొనుగోలు చేయాలన్న జనరల్ బాడీ తీర్మానించిన విషయాన్ని మంత్రి దృష్టికి అధ్యక్షుడు గోపరాజు తీసుకువచ్చారు. ఈమేరకు సొసైటీ అధికారులకు దరఖాస్తు కూడా పెట్టుకున్నామన్నారు. గోపనపల్లి, జూబిలీహిల్స్ లో ఉన్న జర్నలిస్టు కాలనీల్లో సొసైటీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా మంత్రికి వివరించారు. గోపనపల్లి జర్నలిస్టు కాలని ఫేజ్ త్రీ లో మంచినీటి, డ్రైనేజి కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఇటీవల మేనేజింగ్ కమిటీలో తీర్మానం చేసిన విషయాన్ని కూడా మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళారు. కో ఆపరేటివ్ నియమ నిబంధనల ప్రకారమే సొసైటీ పాలకమండలి ముందుకువెళ్తోందని మేనేజింగ్ కమిటీ తెలిపింది. వెయ్యిమంది నాన్ అలాటిస్ కోసం స్థలం కొనుగోలు చేసేందుకు సంబంధిత అధికారుల నుంచి అనుమతి ఇప్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. హౌసింగ్ సొసైటీ లో ఉన్న వెయ్యి మంది జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలని కోరారు. హౌసింగ్ సొసైటీలకు, జర్నలిస్టులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, స్థలం కొనుగోలుకు సంబంధించి ఆధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మరోవైపు

# టీఎస్‌పీఎస్సీ స్కాం బహిర్గతం చేసిన హైకోర్టు

**- వెంటనే గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలి, జీఓ 29 రద్దు చేయాలి.**

**- పారదర్శకత నాశనం, నిబంధనలు ఉల్లంఘన, యువతకు ద్రోహం**

**- రేవంత్ రెడ్డి ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీ ప్రవర్తనపై హైకోర్టు తీవ్రంగా విరుచుకుపడింది.**

**-ఆ డాక్టర్.శ్రవణ్ దాసోజు ఏమ్మెల్సీ**

**హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 10:** టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించిన తెలంగాణ గ్రూప్–1 పరీక్షలో జరిగిన అవకతవకలకు నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డినే బాధ్యునిగా నిలిపి, లక్షలాది నిరుద్యోగ యువత భవిష్యత్తును నాశనం చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రవణ్ దాసోజు, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. అన్యాయానికి వ్యతిరేకంగా "చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, నైతికంగా" పోరాడిన విద్యార్థులు, నిరుద్యోగ యువత పోరాటానికి వందనం తెలుపుతూ, వీరిద్దరూ ప్రకటించారు. "కమిషన్ మరియు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ యువత కలలను ఎలా నాశనం చేసిందో హైకోర్టు నిస్సహాయంగా బయటపెట్టింది. ఇది కేవలం పరీక్ష వైఫల్యం కాదు – ఇది ఓ తరం మొత్తానికి జరిగిన ద్రోహం."

### హైకోర్టు తీర్పు:

220 పేజీల తీర్పులో (డబ్ల్యుపి నం.11439/2025 & బ్యాచ్, తేదీ 09.09.2025, జస్టిస్ నమవారపు రాజేశ్వర్ రావు) హైకోర్టు స్పష్టంగా పేర్కొన్నది

"గ్రూప్–1 మెయిన్స్ పరీక్ష నిర్వహణలో కమిషన్ పారదర్శకత, సమగ్రత పాటించలేదు, పాక్షికతతో వ్యవహరించింది, తమ స్వంత నిబంధనలను ఉల్లంఘించింది." (పారా 369)

"కమిషన్ నిర్లక్ష్యం, అప్రామాణికత వల్ల బాధితులు తెలంగాణ నిరుద్యోగ యువత. ప్రక్రియలో, మూల్యాంకన విధానంలో విఫలమైంది, ఇది అనుమతించరానిది." (పారా 370)

"ఇప్పటికే రెండు సార్లు గ్రూప్–1 పరీక్ష రద్దు అయినా, కమిషన్ గత అనుభవాల నుండి ఏమీ నేర్చుకోలేదు." (పారా 371) డాక్టర్ దాసోజు, డాక్టర్ ప్రవీణ్ అన్నారు,

"ఇవి నా మాటలు కావు, ఇవన్నీ గౌరవనీయ హైకోర్టు మాటలు. ప్రతి వాక్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, టీఎస్‌పీఎస్సీపై ఒక చార్జ్‌షీట్. విద్యార్థుల జీవితాలను నిర్లక్ష్యంగా



ఆటవస్తువుల్లా వాడుకున్నారని ఇది తేటతెల్లం చేస్తుంది."

### జీఓ 29 - ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతపై ద్రోహాత్మక ఉత్తర్వు:

జీఓ 29ను "తెలంగాణ విద్యార్థులపై అమలైన నల్ల చట్టం"గా పేర్కొంటూ, వీరిద్దరూ హెచ్చరించారు:

"ఈ జీఓ రాజ్యాంగ హక్కులను మాత్రమే కాదు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, బలహీన వర్గాలపై ప్రత్యక్ష వివక్ష చూపుతోంది. బయటపడినా కూడా ఈ ప్రభుత్వం జీఓ 29ని దొంగ దొంగిలించిన ఆస్తిలా పట్టుకొని కూర్చుంది. ఇది అత్యంత అన్యాయం."

### విద్యార్థుల జీవితాలు బలి:

### లక్షలాది విద్యార్థులు:

కోచింగ్ కోసం భారీగా ఖర్చు పెట్టారు.

రోజూ 10–12 గంటలు కష్టపడ్డారు.

కొందరు ఉద్యోగాలు వదిలి పూర్తిగా సిద్ధం అయ్యారు.

"అవార్డులో వారికి దక్కింది ఏమిటి? నిర్లక్ష్యం, అప్రామాణికత, ద్రోహం. ఇది పాలన కాదు, ఇది క్రూరత్వం," అని దాసోజు, ప్రవీణ్ తీవ్రంగా విమర్శించారు.

### రివ్యూ పిటిషన్‌లతో మోసం చేసే ప్రయత్నం:

ప్రభుత్వం రివ్యూ పిటిషన్‌లు, రిట్ అప్పీలు వేసి "డబ్బు శక్తి, ఖరీదైన న్యాయవాదులతో" మోసం చేయాలనే యత్నం చేస్తున్నదని డాక్టర్ దాసోజు హెచ్చరించారు

"రేవంత్ రెడ్డి గుర్తుంచుకో నువ్వు న్యాయవాదులను కొనుగోలు చేయగలవు, అప్పీలు వేయగలవు, సుప్రీంకోర్టుకి వెళ్ళగలవు, కానీ ఈ తీర్పుకి వ్యతిరేకంగా చేసే ప్రతి అడుగు తెలంగాణ యువత భవిష్యత్తుపై మరొక దాడిగా గుర్తుంచబడుతుంది. కోర్టు ఇప్పటికే స్పష్టంగా చెప్పింది."

### బీఆర్ఎస్ డిమాండ్లు:

1. హైకోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే గ్రూప్–1 పరీక్ష రద్దు చేయాలి.
2. రాజ్యాంగ విరుద్ధమైన, వివక్షత కలిగిన జీఓ 29ని వెనక్కి తీసుకోవాలి.
3. న్యాయం కోసం పోరాడిన విద్యార్థులపై వేసిన తప్పుడు కేసులు ఉపసంహరించాలి.

### విద్యార్థుల పిలుపు:

"తెలంగాణను ఆర్థిక బానిసత్వం, యువత ద్రోహం కోసం నిర్మించలేదు. ఇది విద్యార్థుల, నిరుద్యోగుల త్యాగాలతో వచ్చింది. రేవంత్ రెడ్డి – మానవత్వం చూపించు, నీ తప్పులు ఒప్పుకో, ఈ మోసపూరిత పరీక్షను రద్దు చెయ్యి. లేనిపక్షంలో చరిత్ర నిన్ను ఎప్పటికీ క్షమించదు," అని డాక్టర్ దాసోజు హెచ్చరించారు.

బీఆర్ఎస్ ప్రతినిధి బృందంలో ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి, బీఆర్ఎస్వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వై.సతీష్ రెడ్డి, వాసుదేవ్ రెడ్డి, తుంగాబాలు, రాజేష్ నాయక్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ

**- ఉద్యోగసంఘాలకు తిరిగి ప్రభుత్వ గుర్తింపు**

**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో సుదీర్ఘకాలం తర్వాత తెలంగాణ రాష్ట్ర ఉద్యోగసంఘాలు తిరిగి ప్రభుత్వ గుర్తింపునకు నోచుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఉద్యోగసంఘాలకు గుర్తింపు ఇవ్వాలన్న ఉద్యోగ సంఘాల విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలిపింది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు(జివో నెం.185) జారీచేసింది. మంగళవారం ఉద్యోగ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో సమావేశమయ్యారు. వెంటనే సాధారణ పరిపాలన శా(జిఎడి) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కా కు చీఫ్ సెక్రెటరీ వారితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని నిర్దేశిరచారు. బుధవారం మధ్యాహ్నం పర్మనెంట్ మెంబర్స్‌గా తొమ్మిది ఉద్యోగ సంఘాలు, రోటేషన్ ప్రాతిపదికన ఆరు ఉద్యోగ సంఘాలుల మొత్తం 15 ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తింపునిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. పర్మనెంట్ మెంబర్స్‌గా తెలంగాణ నాన్ గజి–టె–డ్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో సెంట్రల్ యూనియన్), తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (సెంట్రల్ అసోసియేషన్), డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సెక్రెటేరియేట్ అసోసియేషన్(టిజిఎస్ఎ), ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టిచర్స్ యూనియన్(పిఆర్‌టియు టిఎస్), స్టేట్ టీ–చర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్(ఎస్టీయూ టిఎస్), తెలంగాణ రెవెన్యూ ఎంఎ÷–లాయిస్ సర్వీస్ అసోసియేషన్(–టె–సా), తెలంగాణ క్లాస్ ఫోర్ ఎంఎ÷–లాయిస్ సెంట్రల్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ యునై–టె–డ్ టీ–చర్స్ ఫెడరేషన్(టిఎస్ యూటిఎఫ్), తెలంగాణ రాష్ట్ర టీ–చర్స్ ఫెడరేషన్(టిఆర్‌టిఎఫ్) ఉన్నాయి. రోటేషన్ ప్రాతిపదికన



ఆరు ఉద్యోగ సంఘాలను ప్రభుత్వం గుర్తించింది. వాటిలో తెలంగాణ సెక్రెటేరియేట్ ఆఫీసర్స్ అసోసియేషన్(టిజిఎస్ఓఎ), డిప్యూటీ– కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్(టిజిటిఎ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టిపియుఎస్), స్కూల్ టీ–చర్స్ ఫెడరేషన్(ఎస్టీఎఫ్), గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉన్నాయి. ఉద్యోగసంఘాల గుర్తింపునిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగసంఘాల జేఎసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వాలతో దశాబ్దాలుగా గుర్తింపును పొందిన ఉద్యోగ సంఘాలను 2014 వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఉద్యోగసంఘాల గుర్తింపును రద్దు చేశారు. ప్రజల ఆధరణతో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం తిరిగి ఉద్యోగ సంఘాలకు గుర్తింపును ఇవ్వడం పట్ల ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు– విక్రమార్క, మంత్రివర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీ సరోవర్ కు రక్షణ భూమలు బదలాయించండి.

**- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి**

**ఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 10:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఢిల్లీలోని కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో బుధవారం సమావేశమయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలిలో గాంధీసర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని.. ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రిని సీఎం కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు ,ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇ.వి.నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# సంపాదకీయం..

# లొట్టపీసు కేసులపై ముందుకెళ్లేదెలా ?

రాజకీయ అవినీతిపై ఎవరు చర్యలు తీసుకోవాలి...ఎక్కడ దీనికి అంతం పలకాలి. దేశంలో అవినీతి రాజ్యేలుతోంది. పక్కదేశాల్లో ప్రజల తిరుగుబాటు చూశాక పాలకులు కళ్లు తెరవాలి. మనకేం కాదులే అనుకుంటే కుదరదు. ప్రజాగ్రహం కట్టలు తెంచుకునే వరకు చూడకుండా జాగ్రత్త పడాలి. అధికారంలోకి రాగానే అక్రమంగా సంపాదించడం, అధికారం పోగానే లొట్టపీసు కేసుఅంటూ ఎగతాళి చేయడం అలవాటుగా మారింది. ఎపిలో జగన్, తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం అవినీతి కట్టలు తెంచుకుంది. ఇలాంటి అవినీతి కేసులను త్వరగా విచారణ చేయడం ఇప్పుడున్న కోర్టుల పరిధి చాలదు. ఇలాంటి కేసుల్లో సకాలంలో విచారించి శిక్షలు పడేలా చేయాలి. కాళేశ్వరంలో రెండేళ్లుగా విచారణ సాగించి ఇప్పుడు సిబిఐకి అప్పగించారు. అలాగే ఈ ఫార్ములా కేసులో ఎసిబి ఇప్పుడు నివేదిక ఇచ్చింది. ఇవన్నీ చూస్తుంటే సత్వరంగా విచారణ చేసి శిక్షలు పడే దాఖలాలు కనిపించడం లేదు. తప్పు చేసి, అక్రమంగా డబ్బులు సంపాదించిన రాజకీయ నేతల్లో అందుకే ధీమా కనిపిస్తోంది. తమజీవిత కాలంలొ విచారణలు జరిగి శిక్షలు పడవన్న ధీమాలో ఉన్నారు. అందుకే పరస్పర విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. లొట్టపీసు కేసు అంటూ ఎగతాళి చేస్తున్నారు. ఈ ఫార్ములాలో అడ్డంగా దొరికిన కెటిఆర్ వ్యాఖ్యలుచూస్తే ఎవరికైనా ఒళ్లు మండుతుంది. క్విడ్‌ప్రోకో జరిగినట్లు స్పష్టంగా కనిపిస్తున్నా...లొట్టపీసు కేసంటూ ముందునుంచీ ఎదురుదాడి చేస్తున్నారు. ప్రజలు కూడా పెద్దగా రాజకీయనేతల అవినీతిపై చర్చించడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో గత పాలకుల అవినీతి తారాస్థాయికి చేరింది. అలాగే రాష్ట్రాలను అప్పుల్లో ముంచారు. తాజాగా ఆర్థిక సంఘం ముందు



తెలంగాణ ప్రభుత్వం కూడా అప్పుల గురించి ప్రస్తావించింది. కెసిఆర్, జగన్ పాలనలో అవినీతితో పాటు రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకు పోయాయి. విభజన కారణంగా ఈ రెండు కుటుంబాలు బాగా సంపాదించుకున్నాయని అక్కడ చంద్రబాబు..ఇక్కడ రేవంత్ రెడ్డిలు పదేపదే ఆరోపిస్తున్నారు. అవినీతి కారణంగా విభజిత రాష్ట్రాల్లో అభివృద్ధి పక్కకు పోయింది. అభివృద్ధి పేరుతో అప్పులు మిగిలాయి. అప్పులను రీ స్ట్రక్చర్ చేయాలని కేంద్రం ముందు దేబురిస్తున్నారు. విభజన కారణంగా ప్రజలకు మిగిలింది అప్పులే. ఇలా నేతలు ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు అప్పులు చేసి, రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..కేంద్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోంది. రాష్ట్రాలు చేసే అప్పులపై లేదా కేంద్రం చేసే అప్పులపై ఎక్కడా చెక్ లేకుండా పోయింది. అలాగే రాజకీయ నేతల అవినీతిపైనా కోర్టుల్లో కేసులు తేలడం లేదు. దీనిని నివారించి,రాజకీయాల్లో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని తీసుకుని రావాలని లోక్‌పాల్ అవసరం ఉందని గతంలోనే సామాజికవేత్త అన్నా హజారే పోరాటం చేసినా లాభం లేకుండా పోయింది. అన్నా ఉద్యమాన్ని హైజాక్ చేసి, ఆప్ పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఇప్పుడు అవినీతి కేసులో ఇరుక్కుని జైలుజీవితం గడిపారు. అధికారం పోగట్టుకున్నారు. కాంగ్రెస్ అవినీతిని ప్రశ్నించిన కేజ్రీవాల్ ఇప్పుడు కాంగ్రెస్‌తో అంటకాగుతున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు జగన్, కెసిఆర్ అవినీతి అక్రమాలపై ఎవరు చర్యలు తీసుకోవాలి..ఎవరు కేసులు పెట్టాలన్నదే ప్రశ్న. గతంలో పదేపదే కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడిన ప్రధాని మోడీ,అమిత్ షాలు ఇప్పుడు చప్పుడు చేయడం లేదు. బిజెపి నేతలు కూడా మిన్నకున్నారు. ఇప్పుడు అన్నాహజారే లాగా ఎవరో ఒకరు ముందుకు రావాల్సి ఉంది. అవినీతిపై ఉద్యమించాల్సి ఉంది. నేపాల్ హింసాత్మక ఘటనలు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. అదో చిన్నదేశమని ఊరుకోవడానికి లేదు. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకోకుండా పాలకులు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి. అప్పులతో ప్రజలను మోసం చేస్తూ, ఉచిత పథకాల తో ఊరేగడం సరికాదు. ఎందుకంటే రాజకీయ నేతలు అధికారం కోసం ఉచిత తాయిలాలు ప్రకటించి అమలు చేయడంతో రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల సమస్యే కాదు. దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే కనిపిస్తోంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవిం చాల్సిందే. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించు కుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ ఉదంతం, కాళేశ్వరం అవినీతి, విద్యుత్ పేరుతో లెక్కకు అందని అప్పులు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేరుతో వేలకోట్లు ఊడ్చేశారు. చేపలు, గొర్రెల పంపకంతో కోట్లు మింగారు. తెలంగాణ ఉద్యమం పేరు చెప్పి తెలంగాణలో అధికారం లోకి వచ్చిన మహానుభావులు ఇప్పుడు ఈ అవినీతిపై మాట్లాడం లేదు. కేంద్రంలో పదవులు పొందిన ఇద్దరు మంత్రులు కూడా మాట్లాడడం లేదు. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలాయి. కక్షపూరి రాజకీయాలు రాజ్యమేలుతున్న కాలమిది.

హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. రాజకీయ నేతలు అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. జగన్ పాలనలో జరిగిన ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకోవాలి. ఎపి కావచ్చు..తెలంగాణ కావచ్చు... అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టించలేం. రాజకీయ అవినీతిపై ప్రత్యేక కోర్టులు ఉండాలి. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం దరిద్రం తీరదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పాటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేసుకోవాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి,సిబిఐ అధికారులు కేసు నిగ్గు తేల్చలేదు. రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతికి కళ్లెం పడదు.

## కాంగ్రెస్ పాలనలో
# ఢిల్లీ యాత్రలు

**- పదేపదే సిఎం రేవంత్,మంత్రుల ప్రదక్షిణలు**



**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**

కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఢిల్లీకి పర్యటనలు తప్పవు. ప్రతి చిన్న విషయానికి పదేపదే యాత్రలు చేయాల్సిందే. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరవాత ఇప్పటికే పలుమార్లు సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు ఢిల్లీ యాత్రలు చేశారు. ఏ చిన్నపనయినా అధిష్టానం అనుమతి తప్పనిసరి. ఫోన్‌లో మాట్లాడడానికి ఉండదు. కేవలం వ్యక్తిగతం గా పరదా చాటున మాట్లాడాల్సిందే.ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఈ విషయంలో మాత్రం ఫ్యూడల్ విధానంలోనే సాగుతున్నారు. సిఎంలు సామంతరాజుల్లా ఢిల్లీ చుట్టు చక్కర్లు కొట్టాల్సి వస్తోంది. సిఎంగా రేవంత్ రెడ్డికి కూడా ఇది తప్పడం లేదు. తెలంగాణ రాజకీయ వర్గాలు ఎప్పుడెప్పుడూ అని ఎదురుచూస్తున్న కేబినెట్ విస్తరణ మిగిలే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళు తున్నప్రతిసారీ ఏదో ఒక చర్చ నడుస్తూనే ఉంది. కాంగ్రెస్ అధిష్టానంలో రేవంత్ రెడ్డి వెళ్లిన ప్రతిసారీ చర్చలు జరుపుతారు. అనేక సమస్యలు ప్రస్తావిస్తారని తెలుస్తోంది. కానీ పెద్దగా ఫలితం ఉండడం లేదు. మంత్రివర్గ విస్తరణ పూర్తిస్థాయిలో జరగలేదు. హోం మంత్రిత్వశాఖ, మున్సిపల్, విద్య, మైనింగ్‌తో పాటు పలు కీలక శాఖలు సీఎం వద్దే ఉన్నాయి. కాగా కేబినెట్‌లో చోటు కోసం పలువురు సీనియర్ల ప్రయత్నాలు చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ విస్తరణలో పలువురు సీనియర్ మంత్రి పదవులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీగా ప్రొఫెసర్ కోదండరామ్ నియామకం అయ్యాక ఆయనను కేబినేట్‌లోకి తీసుకుంటారని అంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది కీలక పాత్ర. ఆయన లేకుండా ఉద్యమాన్ని చూడలేం. అందుకే తొలి ప్రాధాన్యం ఆయనకే ఉంటుందని అనుకున్నారు. కానీ అలా జరగలేదు. కోదండరామ్ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి కూడా స్పష్టత ఉంది. ఇక రేసులో ఉన్న నేతల విషయానికి వస్తే రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు నేటికీ మంత్రి పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. మైనార్టీ కోటాలో షబ్బీర్ అలీ, అజారుద్దీన్ అమాత్య పదవులను ఆశిస్తున్నారు. మరి వీరిలో ఎవరిని పదవులు వరించనున్నాయన్నది చూడాలి.

# పేట బషీరాబాద్‌లో గొలుసు దొంగలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 10( వెలుతురు):**

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోట్ల చైన్ స్నాచింగ్ జరిగింది. బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు కెవి రెడ్డి నగర్ లో వాకింగ్ చేస్తున్న బాలమణి మేడలో నుంచి ఐదు తులాల చైన్ లాక్కొని పారిపోయారు. మరో ఘటనలో ఎన్ సి ఎల్ కాలనీలో బస్సు కోసం బస్ స్టాప్ లో వేచి ఉన్న ఓ యువతీ మెడలో చైన్ స్నాచింగ్ కు యత్నించారు. గొలుసు తెగిపోవడంతో అక్కడి నుంచి స్నాచర్ పారిపోయాడు. గంట వ్యవధిలో ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో స్నాచర్లు హల్ చల్ చేయడంతో పోలీసులు అలెర్టయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పదునెక్కుతున్న హైడ్రా కోరలు

## ఆక్రమణదారుల్లో గుబులు

**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**

రాష్ట్రంలో హైడ్రా దూసుకుపోతోంది. ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఎన్ని విమర్శలు వచ్చినా పట్టించుకోవడం లేదు. ఇప్పటివరకు చేసింది కొంతే అయినా..హైడ్రా పనితీరుకు ప్రజల్లో మంచి పేరు వస్తోంది. ఆక్రమణలు కూల్చాల్సిందేనని అంటున్నారు. రాజకీయనేతలు, రియల్టర్ల ఆక్రమణలు తొలుత కూల్చాలని కోరుకుంటున్నారు. నాలాలను ఆక్రమించిన వారు ఎవరైనా ఊరుకోవద్దని ప్రజలు సూచిస్తున్నారు. ఇప్పటికే వందల కోట్ల విలువైన ఆస్తును హైడ్రా స్వాధీనం చేసుకుంది. పార్కులను మింగిన వారి నుంచి భూములను లాక్కుంది. జంటనగరాల్లో హైడ్రా వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. ఈ క్రమంలో మూసీ డెవలప్‌మెంట్ కోసం సిఎం రేవంత్ దృష్టి సారించారు. ఇందుకు అనుగుణంగా మూసీ ఆక్రమణలపై హైడ్రా దృష్టి పెడుతుందని అంటున్నారు. మూసి ఆక్రమణల తొలగింపు హైడ్రా తదుపరి టార్గెట్‌గా ఉంది. మూసి వైపుకు హైడ్రా బుల్డోజర్లు దూసుకెళ్లనున్నాయి. మూసిలో ఇళ్లను నిర్మించిన వారిపై చర్యలకు హైడ్రా సిద్ధమైంది. మూసి ఆక్రమణల తొలగించేందుకు రంగం సిద్ధమైంది. గత 15 ఏళ్ళలో మూసి ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో నిర్మాణాలు భారీగా వెలిశాయి.




ఇప్పటికే చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మూసి ఆక్రమణలకు పాల్పడ్డ వారికి నోటీసులు జారీ అయ్యాయి. అర్హులైన బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కేటాయించేలా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. మూసి ఆక్రమణలపై ప్రభుత్వానికి హైడ్రా సమగ్ర నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. మూసిలో 10 వేలకు పైగా ఇళ్ళు ఉన్నట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అలాగే కొందరు మూసీలో మట్టి నింపి ఆక్రమించి వ్యాపార సముదాయాలు కట్టారు. గండిపేట నుంచి మొదలు నాగోల్ వరకు అనేక చోట్ల ఆక్రమణలు స్పష్టంగా కనిపిస్తున్నారు. మరోవైపు చెరువుల పరిరక్షణ లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రాని ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ స్థలాల సంరక్షణ, చెరువులు, నాలాలు, కుంటల ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు సంబంధిం చిన సర్వాధికారాలను హైడ్రాకు అప్పగించారు. రెవెన్యూ, ఆక్రమణల నిరోధం చట్టంపై కలెక్టర్ల నుంచి కిందిస్థాయి వరకు ఉన్న అధికారాలను హైడ్రాకు అప్పగించేందుకు అభ్యంతరాలు లేవని స్పష్టం చేసింది. దీంతో ఇక హైదరాబాద్‌లో ఆక్రమణలపై హైడ్రా మరింద దూకుడు ప్రదర్శించనుంది. మూసీ పరివాహకం క్లీన్ కానుంది. అలాగే చెరువులకు విముక్తి దక్కనుంది.

# కాంగ్రెస్‌పై అసంతృప్తి సెగలు

**- ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ మఠాష్**

**- చాకలి ఐలమ్మకు వేముల నివాళి**

**నిజామాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**

సుప్రీం తీర్పుపై తాత్సారం చేయడం సరికాదని, ఎమ్మెల్యేల అనర్హతపై త్వరగా తేల్చాల్సి ఉంది. మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ ఆ పదిమందిపై వేటు పడక తప్పదన్నారు. తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఉప ఎన్నికలు ఎప్పుడు జరిగినా బిఆర్ఎస్ విజయం తప్పదని వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఎమ్మెల్యేల అనర్హత ప్రకటిస్తే ఉప ఎన్నికలు ఖాయమని అన్నారు. అదే జరిగితే మళ్లీ బిఆర్ఎస్ అన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా వేముల ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇరవై నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజల్లో అప్పుడే నిరాశా నిస్పృహలు ఏర్పడ్డాయని మాజీమంత్రి అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. అవేవీ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉండేదన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం




ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందిందని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు. కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు కెసిఆర్ అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ఇవేవీ కనిపించడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు తప్ప, నీటిని ఎత్తిపోసి వినియోగించుకునే ఆలోచనలు చేయడం లేదన్నారు. తెలంగాణకు ఎత్తిపోతలే శరణ్యమని అన్నారు. గత అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని, ఇప్పుడు ఈ పదినెలల్లో మరోమారు అదే రుజువయ్యిందని వేముల అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతు లయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడం తో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేసామని పేర్కొన్నారు. కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కానీ కాంగ్రెస్ తిరోగమన విధానాలు మనకు శాపంగా మారాయని అన్నారు. యూరియా కోసం రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు.

# దొరల పెత్తనాన్ని, అరాచకాలను ఎదిరించిన వీర వనిత చాకలి ఐలమ్మ

**- చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారాన్ని స్థాపిస్తాం.**

**- జాజుల లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కృషిచేసిన చాకలి ఐలమ్మ 40 వర్ధంతి సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలో మల్లంపల్లి దొరల వద్ద కొంత భూమిని కౌలుకు తీసుకొని చాకలి ఐలమ్మ కుటుంబం సాగు చేస్తుండగా ఈ విషయం విస్నూరు దేశ్ముక్ దొర అయినా రామచంద్రారెడ్డికి కోపం తెప్పించింది వెట్టి చాకిరి చేసే ఐలమ్మ కుటుంబం సొంతంగా భూమిని సాగు చేయడం నచ్చని దొరలు పంట పొలాలపై విస్నూరు దేశ్ముఖ్ కు సంబంధించిన కిరాయి గూండాలు దాడులు నిర్వహించి ధాన్యాన్ని స్వాధీన పరుచుకున్న క్రమంలో ఆంధ్ర మహాజన సభ కార్యకర్తలు ఐలమ్మకు అండగా నిలిచి గ్రామస్తుల సహాయంతో కిరాయి రౌడీలను తరిమికొట్టి భూ పోరాటానికి ఐలమ్మ నాంది పలికారనీ లింగంగౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో అంస అధ్యక్షుడు నామ సైదులు టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవికిరణ్ తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ కాటం శివ గోదా రవీందర్ సూర్య ప్రకాష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


# సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి

**- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు**



**బషీర్ బాగ్ వెలుతురు10 సెప్టెంబర్:**
2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన " సేవా పక్షం " సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 వ తేదీన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరాలతో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని గౌతమ్ రావు కోరారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలోని ప్రతి బూత్ నుండి జిల్లా స్థాయి వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని దీపక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, నేతలు కళ్యాణ్ నాయక్, బద్దం మహిపాల్ రెడ్డి, ప్రేమ్ సింగ్ రాథోడ్, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, అజయ్, వెంకటస్వామి, ప్రేమ్, శ్రావణ్, సూర్య ప్రకాష్ సింగ్, శ్యామ్ రాజ్, పవన్, రమేష్ యాదవ్, రవీందర్, రజిని, భుజంగరావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ లో బోర్డు తీర్మానంతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే మార్టిగేజ్ విధానాంపై హైకోర్టును ఆశ్రయించిన బిఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్.




**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
జిహెచ్ఎంసి లో 200 sq మీటర్స్ ఉన్న మార్టిగేజ్ విధానం కంటోన్మెంట్ లో కేవలం 111 sq మీటర్స్ పెట్టడం ముమ్మాటికి సామాన్య, మధ్యతరగతి కంటోన్మెంట్ ప్రజల ఇంటిని కట్టుకోవాలని కల కు ఇబ్బందులు కల్పించడం అనే వాదనను క్రిశాంక్ తరఫున సీనియర్ న్యాయవాది ముకీద్ వాదన. బుధవారం గౌరవ హైకోర్టు న్యాయమూర్తి, బిఆర్ఎస్ నేత క్రిశాంక్ వేసిన కేసును స్వీకరిస్తూ కంటోన్మెంట్ బోర్డుకు నోటీసులు జారీ చేస్తూ, వారంలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# చాకలి ఐలమ్మ వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన హిమాయత్ నగర్ కాంగ్రెసు నాయకులు జి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
బుధవారం రోజున చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ కాంగ్రెసు నాయకులు జి రామన్ గౌడ్ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది. తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైళ్ల ఆశయ జిల్లా కార్యదర్శి మరియల గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు పరిమి భాస్కర్ రావ్ లొంక సోమయ్య జిల్లా సహాయ కార్యదర్శి రాపర్తి ప్రభాకర్ జిల్లా కమిటీ సభ్యులు తుల్జరం మంగయ్య పి రాజు, కే మంగయ్య, తులసి రామ, కే గురుమూర్, బి గోపి, కిషోర్, దాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్, కిరణ్ గౌడ్, తుల్జారాం, జైస్వాల్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, బీజేపీ, ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్తంగా చేస్తున్న చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!!

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, మాలల హోల్సేల్ మేనమామ మాలలకు అన్యాయం జరుగుతున్న ముద్దులతో సరిపెట్టేసాడు తప్ప ఈనాటికీ స్పందించలేదు, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి




తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం సత్యనారాయణ, తెలంగాణ కన్వీనర్ బల్లెం లక్ష్మణ్ నెల్లి సూరిబాబు, తెలంగాణ జనరల్ సెక్రటరీ కామా ప్రభాకర్ కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహీత ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్లేష్ కి హైద్రాబాద్ జిల్లా టి.జి.వో సంఘం సన్మానం

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
ఖైరతాబాద్ డిగ్రీ కళాశాల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి రాజేంద్ర కుమార్ మరియు హైదరాబాద్ జిల్లా గజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సంయుక్త సత్కార సమావేశంలో హైదరాబాద్ జిల్లా తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్ అధ్యక్షులు ఎం.బి. కృష్ణ యాదవ్ మరియు జిల్లా సెక్రెటరీ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక బెస్ట్ ఫిజికల్ డైరెక్టర్ అవార్డు గ్రహీత కళాశాల మల్లేష్ గారిని శాలువతో సన్మానించడం జరిగినది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజేంద్రకుమార్ గారు మాట్లాడుతూ ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పిడి మల్లేష్ విద్యార్థులకు అతి తక్కువ సమయంలో మంచి తర్బియత్ ఇచ్చి విద్యార్థులను యూనివర్సిటీ లెవెల్, స్టేట్ లెవెల్, నేషనల్ లెవెల్ స్థాయికి తీసుకువెళ్ళి, 20కి పైగా గోల్డ్ మెడల్స్, 10కి పైగా సిల్వర్ మెడల్స్, 10 బ్రాంజ్ మెడల్స్ తీసుకువచ్చి, విద్యార్థులను బాక్సింగ్, టైక్వాండో, ఊసు, ఫుట్ బాల్, కోకో, అథ్లెటిక్స్, షూటింగ్, చెస్ క్రీడాలలో కూడా జాతీయస్థాయికి తీసుకువెళ్ళి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చాడని అభినందించారు. హైదరాబాద్ జిల్లా టి.జి.ఓ అధ్యక్షులు ఎం.బి కృష్ణ యాదవ్ గారు మాట్లాడుతూ చాలా చిన్న వయసులోనే మంచి పేరు తెచ్చుకొని క్రీడా కారులకు మంచి ట్రైనింగ్ ఇస్తూ ఇటు కాలేజ్ కు అటు విద్యార్థులకు మంచి పేరు తెస్తున్న మల్లేష్ ఇంకా జాతీయస్థాయిలో ఉన్నత స్థాయిలోకి ఎదగాలని అభినందించారు. ఇది కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కొత్త విద్యాసాగర్, వైస్ ప్రిన్సిపల్ నవీన్ చందర్ రాజు, సి.ఓ.ఈ డాక్టర్ శ్రీనివాస్, ప్రొఫెసర్ చంద్రయ్య ప్రసాద్ విజయకుమార్, డాక్టర్ సుదర్శన్ డాక్టర్ యాదగిరి, డాక్టర్ గిరి, నాన్ టీచింగ్ స్టాఫ్ నర్సింగ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.






# మంచాలలో తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు

**- చాకలి ఐలమ్మ ఆశయాసాధన కోసం పని చేయాలి**

**- రజక సంఘం రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు ముదిగొండ అజయ్ మంచాల మండల అధ్యక్షుడు లొంగరి మల్లేష్**



**మంచాల వెలుతురు సెప్టెంబర్10:**
మంచాల మండలం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా మంచాల మండలం రజక సంఘం



అధ్యక్షుడు లొంగరి మల్లేష్ ఆధ్వర్యంలోదమంచాల కట్టపైన ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈకార్యక్రమానికిముఖ్య అతిథులుగా మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వెదిరె హన్మంతురెడ్డి మంచాల తహసిల్దార్ వెంకటప్రసాద్, మంచాల ఎంపీడీవో బాలశంకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ అజయ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలోఅలుపెరుగని పోరాటంచేసి తెలంగాణలో భూపోరాటంలో లక్షలాది ఎకరాల భూమిపంచి ఆనాటి నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా దొరలను దేశ్ ముఖ్ లను పారదోలి భూమిపంచిన గొప్పచరిత్ర భీమిరెడ్డి నరసింహారెడ్డి దొడ్డికొమురయ్య మల్లు స్వరాజ్యం కృష్ణమూర్తి ఎంతో మంది పోరాట ఫలితంగా పేదప్రజలకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి ప్రజలందరికీ భూమిపంచిన గొప్పచరిత్ర నాయకులది ఆనాటి ఎర్రజెండా సిపిఎం సుందరయ్య స్ఫూర్తి పోరాటాల వైపు నడిపించినటువంటి త్యాగదనుల ఫలితమే అందరికీ భూమి, దక్కింది అందుకే తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి అయ్యింది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఇబ్రహీంపట్నం మాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్, మంచాల మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ జెనిగె వెంకటేష్ యాదవ్ బిజెపి మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రావుల జంగయ్య కాంగ్రెస్ పార్టీ మంచాల మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు కావలి బుగ్గల ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్ మంచాల మండలం బీసీ సంఘం నాయకుడు అశ్వాల బాలరాజ్ బి ఐలయ్య రజక సంఘం నాయకులు చిల్లపురం గాలయ్య వడ్లకొండ యాదయ్య మొగిలి శ్రీశైలం బోయపల్లి అంజయ్య లొంగరి యాదగిరి మొగిలి మహేష్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు




బిజెపి తెలంగాణ రాష్ట్రం ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వేముల అశోక్ ని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కొండ్రు పురుషోత్తం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి.

**రంగారెడ్డి జిల్లా వెలుతురు సెప్టెంబర్ 10:**

# తెలంగాణ బీజేపీ రాష్ట్ర నాయకులను కలిసిన బీజేపీ యాచారం మండల అధ్యక్షులు విజయ్ నాయక్.





**యాచారం వెలుతురు సెప్టెంబర్ 10:**
బిజెపి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో నూతనంగా ఉపాధ్యక్షులు నియమించబడిన మాజి ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని మరియు ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన తుళ్ళ వీరేందర్ గౌడ్ ని బిజెపి యాచారం మండల పార్టీ అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోగికర్ రమేష్, మాజి సర్పంచ్ ఆంబోజి జగదీష్ యాదవ్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, బీజేవైఎం జిల్లా నాయకులు గొరిగే బీరప్ప, మండల అధికార ప్రతినిధి సాటు మల్లేష్,ఓబీసీ మోర్చా, ఎస్సి మోర్చా అధ్యక్షులు పల్లపు నరేష్,గడ్డం దయాకర్, యువమోర్చ ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు, నాయకులు విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి, జపాలా నర్సింహా, జపాలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడిగా నియమితులైన బూర నర్సయ్యగౌడ్ ను సన్మానించి అభినందనలు తెలిపిన మంచాల మండలం బిజెపి నాయకులు



**మంచాల వెలుతురు సెప్టెంబర్10:**
మంచాల మండలం భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా మిత్రులైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ ను నగరంలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన మంచాల మండలం బిజెపి అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ప్రధానకార్యదర్శి వేదిరే జగదీశ్వర్ రెడ్డి కారింగు రాజు గౌడ్ రాష్ట్ర నాయకులు మారగోని శ్రీశైలం యాదవ్ జిల్లా నాయకులు పాండాల జంగయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వీరనారి చాకలి ఐలమ్మకు జోహార్లు!



**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 10**

సుభాష్ సెంటర్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ షేక్ చాంద్, సిపిఐ జిల్లా నాయకులు ఎర్ర రమేష్ గౌడ్ లు ఐలమ్మ ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించిన చాకలి (చిట్యాల) ఐలమ్మ తెలంగాణ పోరాట స్ఫూర్తికి నిదర్శనం. తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక ఐలమ్మ, భూమి కోసం, భుక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తింది.చాకలి ఐలమ్మ పోరాటాలను, త్యాగాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తుంది. బహుజన చైతన్యానికి, మహిళా ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. నివాళులు అర్పించిన వారిలో బొడ్డుపల్లి లింగయ్య,వరికల్లు గోపాల్, బాలగోని నరసింహ, గంగాపురం వెంకటయ్య ,భూపతి నరసింహ, గుజ్జుల సంజీవరెడ్డి, షేక్ ఇమామ్ సాబ్ ,జగన్నాథం పంతులు, కల్లూరి మల్లేశం ,ఎర్ర సత్తయ్య , వీరమల్ల నర్సింహ్మ,,మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## దేవి శరన్నవరాత్రులకు శంకుస్థాపన కార్యక్రమం

- అనంత చంద్ర శేఖర్ గౌడ్





**చండూరు వెలుతురు సెప్టెంబర్ 10:**
చండూరు మున్సిపాలిటీ పరిధిలో 5వ వార్డులో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 7వ సంవత్సరం నవరాత్రి ఉత్సవాలు 22.09.2025న ప్రారంభం కానున్నాయి ఈ సందర్భంగా బుధవారం రోజున ఉదయం 10 గంటలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమములో గ్రామస్థులు పుర ప్రముకులు అందరూ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు కు సన్మానం

**- నకరికంటి మొగులయ్య, మధుకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు**





**రామన్నపేట వెలుతురు న్యూస్ సెప్టెంబర్ 10**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ సమస్యలపై వివరించడం జరిగింది. అలాగే నూతనంగా నియమింపబడ్డ రాష్ట్ర పదాధికారులని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గం ఇన్చార్జి నకిరేకంటి మొగులయ్య ఆధ్వర్యంలో వారిని కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వేముల అశోక్ కి మరియు తుళ్ల వీరేందర్ గౌడ్ ని మరియు బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ని మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తూటుపెల్లి రవికుమార్ ని కలిసి నకరికల్లు నియోజకవర్గం జిల్లా మండల నాయకులు సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కొరకు సహకరించాలని వారిని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న జిల్లా, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, బిజెపి జిల్లా నాయకులు ప్రభాకర్, కొరివి శంకర్, గుడుగుంట్ల సాయన్న, దావనూరు వెంకటేష్, అంశాల అనిల్, మరియు బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, గర్రె మురళి, మెడబోయిన శీను, బుడిగ సైదులు, పిట్టల వెంకట్, జంగిలి సత్యనారాయణ, బట్టి రమేష్, ఏనూతుల సురేష్, సూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ని ఘనంగా నిర్వహించిన తాళ్లవెల్లెంల గ్రామ ప్రజలు



**చిట్యాల వెలుతురు సెప్టెంబర్ 10:**
వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన తాళ్ల వెల్లెంల గ్రామ ప్రజలు మరియు మండల కార్య దర్శి అరిసెట్టి శంకర య్య మాజీ జెడ్పిటిసి పామునుగుల ఆచ్చాలు పామునుగుల్ల దశరథ రాములు కొమ్మనపల్లి గోపాల్ నక్క యాదగిరి జోగు సురేష్ పసలోటి రాములు నల్లవెల్లి ముత్యాలు బొడ్డుపల్లి వెంకులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమాల దళిత నేత యాతాకుల మల్లయ్య అస్తమయం

**ఆత్మకూర్ ఎస్ వెలుతురు సెప్టెంబర్ 10:**
ఆత్మకూర్ ఎస్ గ్రామ దళిత నేత దాదాపు నాలుగు దశాబ్దాలు ప్రజా జీవితంలో ఎన్నో ఆటు పో ట్లను ఎదుర్కొని రాజకీయ జీవితాల్లో విజయాలను అపజయాలను సమానంగా చూసిన యాతాకుల మల్లయ్య మంగళవారం తు దిశ్వాస విడిచారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో స్థానిక భూస్వాములు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడ్డారు అలాంటి వరుసలో ఆత్మకూరు గ్రామం కూడా ఒకటి ఆ రాజకీయాల ప్రభావం ఆత్మకూరు దళిత బహుజనులపై మొదటి నుండి ఉంది గ్రామంలో సంపన్నులు ఒకవైపు నిరుపేదలు మరొకవైపు ఉండే సాంప్రదాయం దాదాపు 1981 వరకు కొనసాగింది అలాంటి నేపథ్యంలో ఆత్మకూరు గ్రామ రాజకీయాల్లో ఎంఎల్ పార్టీ కీలకంగా అభివృద్ధి చెందుతున్న కాలంలో యాతాకుల మల్లయ్య తో పాటు నారిగోపాలు జైలు వెంకులు లాంటి వాళ్లు ముందు వరుసలో ఉండి గ్రామంలో వారి పాత్రను గొప్పగా నిలబెట్టారు ఆ తర్వాత దళిత రాజకీయాలను వదులుకోలేదు కానీ తెలుగుదేశం పార్టీ రాజకీయాలు సహజంగానే ఉదారవాద రాజకీయాలుగా పెరిగిపోయాయి ఆ నేపథ్యంలోనే బడుగు బలహీన వర్గాల వారు తమకు తెలుగుదేశం పార్టీ దాపుగా ఉంటుందని నమ్మారు అలా



నమ్మిన వారిలో యాతాకుల మల్లయ్య కూడా ఒకరు ఆయన టిడిపిలో చేరిన మరొక రాజకీయం చేసిన ఆయన పైన ఆయన అభివృద్ధి పైన స్పష్టంగా కమ్యూనిస్టు పార్టీ ప్రభావం ఉంది దళిత చైతన్యాన్ని కల్పించింది ఎంఎల్ పార్టీ రాత్రి బడులు పెట్టి చదువులు నేర్పి మనుషులందరూ సమానమే అనే భావజాలాన్ని మిగిలిన అన్ని గ్రామాల కంటే ఆత్మకూరు గ్రామం ముందుగా అందుకుంది అందుకే రాజకీయాల్లో కూడా దళిత ప్రతినిధులు గొప్పగా రాణించారు ఆ రాణింపు లో భాగం మల్లయ్య భార్య యాతాకుల పున్నమ్మ ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికయింది అంతేకాదు ఐదేళ్ల కాలంలో నిజాయితీగా పాలన సాగించి దళిత పాలనా ముద్ర వేశారు చివరి వరకు నిరాడంబర జీవితం అనుభవించి తాను ఏ ప్రజల కోసం జీవించాలో అక్కడే జీవించి వారి మధ్య ఉంటూ తుది శ్వాస విడిచారు మల్లయ్య మరణం తో ఆత్మకూరు గ్రామం , యాతాకుల కుటుంబం విషాదం లో మునిగి పోయింది. మల్లయ్య కు విప్లవ జోహార్లు. విషయం తెలుసుకొన్న పటేల్ రమేష్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చిన్న శ్రీరాములు , దప్పు మల్లయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు నివాళులు ఆరోపించారు.

# 2 సం"రాలు గడుస్తున్న జాబ్ క్యాలెండర్ ఏమైంది...?

**- గ్రూప్-1 పరీక్ష మళ్లీ నిర్వహించాలి**
**- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి**
**- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు - దారమోని గణేష్ డిమాండ్**



**వెలుతురు, కల్వకుర్తి సెప్టెంబర్ 10 :**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో యువతను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రకటించిన యూత్ డిక్లరేషన్, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న జాబ్ క్యాలెండర్ ఏమయ్యాయని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కుడు, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో నాటి సీఎం కెసిఆర్ ప్రభుత్వం నిర్వహించిన టువంటి పరీక్షలకు కాంగ్రెస్ ప్రభు త్వం ఉద్యోగ నియామకాలు పత్రాలను అందచేసి సంబరాలు చేసిన రేవంత్ సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల కాలం అవుతున్న నిరుద్యో గులపై ప్రభుత్వానికి కనువిప్పు కల గడం లేదని ఆందోళన చేశారు. బుధవారం కల్వకుర్తిలో నిర్వహించిన విలేకరుల స మావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక నిర్వ హిం చిన గ్రూప్ -1 ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్ష నిర్వహణలో ఎక్కడ పారాదర్శకత లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇష్టం వచ్చినట్టుగా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతు, నిరుద్యోగుల సమయాన్ని వృధా చేసిం దని మండిపడ్డారు. వెంటనే గ్రూప్ -1 పరీక్షను తిరిగి నిర్వహించి జీవో నెంబర్ 29ని రద్దు చేసి, సెలెక్షన్స్ లో రిజర్వేషన్ల ప్రకారం పోస్టులను ప్రకటించాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. గత గ్రూప్ -1పరీక్షల్లో తెలుగు మాధ్యమంలో చదివిన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ సారి అలా జరగ కుండా చూడాలని సూచించారు. హైకోర్టు తీర్పు అనుగుణంగా రీవాల్యుయేషన్ సరిగ్గా జరగనియెడల మళ్లీ పరీక్షలు ప్రిలిమ్స్, మెయిన్స్ ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎ స్ పార్టీ నాయకులు సిద్ధమోని రమే ష్ గౌడ్, పెరుమాళ్ళ కృష్ణ, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర నాయకులు ఎస్ దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, అంబాల నారాయణ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్, బాలగౌని వెంకటేష్ గౌడ్, చంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**



మన తొలి వెలుగు దందాల కోసం నరేష్ సుంకర అనే ఫేక్ అడ్వకేట్‌ను తయారు చేసిన రఘు
ఫేక్ సర్టిఫికెట్లతో అడ్డంగా దొరికి పోవడంతో బార్ కౌన్సిల్ నుండి నరేష్ సుంకర సభ్యత్వం రద్దు
రియల్ ఎస్టేట్ వెంచర్ల దగ్గరికి నరేష్ సుంకర వాహనంలో వెళ్లి బ్లాక్మెయిల్ చేసిన రఘు
యూరియా కొరత, లగచర్ల, రుణమాఫీ లాంటి ప్రజా సమస్యల గురించి ఏనాడూ మాట్లాడని ఈ బ్లాక్మెయిలర్ కేవలం భూ వివాదాల్లో తల దూర్చి సెటిల్మెంట్ చేయడమే రఘు పని
కేవలం యూట్యూబ్ ఛానల్ వ్యూస్ ద్వారా నెలకు 2 కోట్ల రూపాయలు సంపాదిస్తున్న ఇతడు బ్లాక్మెయిల్ రూపంలో గట్టిగా వసూళ్లు చేస్తుండటంతో ఇప్పుడు ప్రభుత్వం కన్ను రఘుపై పడింది
ఇటీవలే రఘు బ్లాక్మెయిల్ దందా బైట పడటంతో ఈ ముఠా మీద పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన హైడ్రా అధికారులు

**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**

## బిజెపి రాష్ట్ర నూతన పదాధికారులను కలిసిన చౌటుప్పల్ బిజెపి మున్సిపల్, మండల నాయకులు

**చౌటుప్పల్ వెలుతురు సెప్టెంబర్ 9:**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ని మరియు కాసం వెంకటేశ్వర్లు యాదవ్ ని అదేవిధంగా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తూటుపల్లి రవి ని వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన చౌటుప్పల మున్సిపల్ నాయకులు పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పనా యాదవ్, రమణగోని శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి పోలోజు శ్రీధర్ బాబు ఆలె చిరంజీవి బత్తుల జంగయ్య గౌడ్ ఉడుగు యాదయ్య గౌడ్ కాసుల వెంకటేశం గౌడ్ కడారి ఐలయ్య పిల్ల బుచ్చయ్య వనం ధనంజయ గోషిక పురుషోత్తం ఊదరి రంగయ్య పర్నే శ్రీనివాస్ రెడ్డి జి.వేణు ఎన్.శివ ప్రసాద్ జనార్ధన్ పంతంగి రంజిత్ కుమార్ భూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# దాడికి గురవుతున్నప్రజాస్వామ్యం

**- నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణలో ఇసి విఫలం**
**- బీహార్ తరహా వైఫల్యం ఇతరరాష్ట్రాల్లోనూ సాధ్యం**
**- సిపిఐ సమావేశాల్లో జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా**

**తిరువనంతపురం,సెప్టెంబర్ 10( వెలుతురు):**
దేశంలో ప్రజాస్వామ్యం నిరంతరం దాడికి గురవుతోందని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడంలో ఎన్నికల సంఘం విఫలమైందని సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా మండిపడ్డారు. బుధవారం కేరళలోని అలప్పుజలో జరిగిన సిపిఐ రాష్ట్ర కమిటీ- సమావేశాల్లో ప్రతినిధుల సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. బీహార్‌లో ఎస్ఐఆర్‌ను విమర్శిస్తూ.. ప్రజల ఓటు హక్కును లాక్కుంటున్నారని మండిపడ్డారు. బీహార్‌లోని అర్హులైన ఓటర్లందరికీ ఓటు- హక్కును కల్పించడంలో ఇసి విఫలమైంది. ఇది ఏ రాష్ట్రంలోనైనా జరగ వచ్చన్నారు. ఎన్నికల సంఘం ఒక రాజ్యాంగ సంస్థ . తటస్థంగా వ్యవహరిస్తూ ప్రజల ఓటు- హక్కుకు హామీ ఇవ్వాలి. కానీ స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలు నిర్వహించడంలో ఇసి విఫలమైందని అన్నారు. భారతదేశం తీవ్రమైన ముప్పులను ఎదుర్కొంటోందని అన్నారు. మితవాద శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. ఆర్ఎస్ఎస్ ఒక నియంతృత్వ శక్తి. బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ విభాగం తప్ప మరొకటి కదు. వారు భారతదేశాన్ని నియంతృత్వ రాజ్యంగా, మతపరమైన దేశంగా మార్చేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని అన్నారు. ఒకేదేశం ఒకే ఎన్నికను తీవ్రంగా విమర్శిస్తూ.. అది ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమని అన్నారు. ఆర్ఎస్ఎస్ భారతదేశాన్ని భిన్న రూపాల, భిన్న సాంస్కృతిక, బహుభాషా దేశంగా గుర్తించడం లేదు. ఆర్ఎస్ఎస్, బిజెపిలు భారతదేశాన్ని ఏకరూప దేశంగా మార్చాలని కోరుకుంటు-న్నాయి. భారతదేశ ప్రజాస్వామ్య నిర్మాణాలను కూల్చివేయాలని



కోరుకుంటున్నాయి. మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ముప్పులో ఉన్నాయి. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను ఓడించేందుకు అన్ని లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఏకం కావాలని అన్నారు. వామపక్షాల ఐక్యత కోసం కృషి చేయాలని, వామపక్ష పార్టీలు ఐక్యమై కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. మితవాద, ఫాసిస్ట్ శక్తుల నుండి పెద్ద సవాళ్లను ఎదుర్కొంటు-న్నామని, వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మనం ఆదర్శంగా నివాలని, కమ్యూనిస్ట్ విలువలు మరియు నైతికతను బలోపేతం చేయాలని అన్నారు.

## మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు

**- భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు: సీతక్క**

**ములుగు,సెప్టెంబర్10( వెలుతురు):**
మేడారం మహాజాతరకు భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఇందుకు అసవరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి సీతక్క అన్నారు. మరింత ఘనంగా జాతర నిర్వహించేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి సీతక్క మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మేడారం అభివృద్ధిని విస్మరించారని, కానీ ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ముందుగానే జాతరకు ప్రణాళికలు సిద్ధం చేసి అభివృద్ధి పనులను స్వయంగా సమీక్షిస్తున్నారని సీతక్క అన్నారు. మేడారం గద్దెల దగ్గర మార్పులు చేస్తున్నట్లు- తెలిపారు. తాము, పూజారులు చేసిన మార్పులపై సీఎం రేవంత్ సంతృప్తి చెందలేదని.. అందుకే ఆయనే స్వయంగా గద్దెల దగ్గరకు వస్తున్నారని వివరించారు. ఈ నెల 13న లేదా 14న సీఎం మేడారం పర్యటనకు వస్తారని తెలిపారు. అయితే, గద్దెల మార్పుపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. పూజారులు, భక్తుల మనో భావాలు దెబ్బతినకుండా మార్పులు చేస్తామన్నారు. మేడారం జాతరపై రాజకీయం చేయవద్దని, భక్తి భావంతో చూడాలని సూచించారు. మహాజాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా మార్పులు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేలా చర్యలు ఉంటాయని అన్నారు.

## ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై సమస్యలు పరిష్కారం



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 10 :** నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు, న్యాయవాది మోహీద్ పటేల్ వినతిపై, ముస్లిం శ్మశానవాటికలో చెట్లను కొట్టివేసి సమాధులపై పడేసిన చెట్లను నారాయణఖేడ్ మునిసిపల్ కార్మికుల తొలగించారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ, శ్మశానవాటికలో పిచ్చి ముక్కలు, తొలగించి, విద్యుత్ దీపాలను సక్రమంగా ఏర్పాటు చేసి, శ్మశానవాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్, మునిసిపల్ కమిషనర్‌ను కోరారు. అదనంగా, తక్షణమే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి, శ్మశానవాటికలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అహ్మద్, సల్మాన్ పటేల్, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## సామాజిక సేవకర్త ఓం ప్రకాష్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 10 :** నారాయణఖేడ్ పట్టణంలోని నోవ ఆసుపత్రిలో బుధవారం సామాజిక కార్యకర్త, బ్లడ్ డోనర్స్ సభ్యుడు ఓం ప్రకాష్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ పట్టణంలోని విజ్ఞాన్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జి. సురేష్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. అలాగే రక్తదానం చేయడం ఒక గొప్ప సేవగా పేర్కొంటూ, జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సామాజిక సేవకర్త ఓం ప్రకాష్‌కు అభినందనలు తెలిపారు.

## పెద్ద శంకరంపేట లో బిజెపి నాయకుల సంబరాలు



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 10 :** నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్.. భారతదేశ ఉపరాష్ట్రపతిగా ఎన్ డి ఏ అభ్యర్థి రాధాకృష్ణన్ గెలుపొందడంతో బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద మండల బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు.. పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచ కాల్చడంతో పాటు నాయకులు ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల బిజెపి పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్.. నాయకులు సుధాకర్ ఏం కృష్ణ.. భూషణం రాజు ఎర్ర శ్రీహరి. తదితరులు పాల్గొన్నారు..

## డబుల్ రోడ్డు త్వరలోనే మంజూరు అవుతుంది జిల్లా ఉపాధ్యక్షులు పత్రీ రామకృష్ణ

**- ముడుగుంటలు నుండి సిర్గాపూర్, చాప్ట కె గ్రామానికి డబుల్ రోడ్డు**

**- బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు దశరథ్**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 10 :** నారాయణఖేడ్ మండలంలోని ముడుగుంటలు నుండి సంజీవనరావుపేట మీదుగా సిర్గాపూర్ నుండి చాప్ట కె గ్రామానికి డబుల్ రోడ్డు మంజూరు చేయాలనీ గతంలో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి గతంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ద్వారా వినతి పత్రం ఇవ్వడంతో ఇప్పుడు మంజూరు అయందుకు బండి సంజయ్ కృషి చేస్తున్నారని బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల అధ్యక్షులు దశరథ్ సంజీవనరావుపేట గ్రామ తాజామాజీ సర్పంచ్ ఎంబారి విఠల్ అన్నారు.అలాగే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న రోడ్లకు కూడా త్వరలోనే గ్రామ సడక్ యోజన ద్వారా రోడ్లు వేసేందుకు కూడా మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్,ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి సహకారంతో గ్రామ సడక్ యోజన ద్వారా నారాయణఖేడ్ నుండి అనంతసాగర్, బంద్రంపల్లి కి కూడా రోడ్డు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ అసెంబ్లీ కన్వీనర్ పట్నం మాణిక్,మండల ప్రధాన కార్యదర్శి కానికేందర్ మండల ఉపాధ్యక్షులు నవీన్,మేకల జ్ఞానేశ్వర్, యువ మోర్చా మండల అధ్యక్షులు భూంరాజ్, విష్ణు,యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి చేలో పిడుగుపాటుకు ముగ్గురు మృతి

**అలంపూర్,సెప్టెంబర్10( వెలుతురు):** జోగులంబ గద్వాల్ జిల్లాలో అయిజ మండలం భూంపురంలో విషాదం చోటు-చేసుకుంది. బుధవారం పత్తి పొలంలో పనులు చేసుకుంటున్న వారిపై పిడుగు పడింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు వెంటనే స్పందించి.. వారిని గద్వాల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతులు సాభాగ్య (40), పార్వతి (22), సర్వేష్ (20)గా గుర్తించారు.

## పత్తి పంటలో.. "గంజాయి సాగు".!

**- రూ:1.70 లక్షల విలువ చేసే 17 గంజాయి మొక్కల స్వాధీనం...**

**- నిందితున్ని అరెస్టు చేసిన హద్దునూర్ పోలీసులు...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు చేసిన ఓ నిందితున్ని అరెస్టు చేసి, జైలుకు తరలించిన సంఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామంలో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. హద్దునూర్ ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. చాల్కి గ్రామానికి చెందిన ఉప్పరి గుండప్ప (75) గత కొంతకాలంగా తన వ్యవసాయ పొలంలోని పత్తిపంట సాగులో అంతర పంటగా.. గంజాయి సాగును చేస్తుండేవాడు.

నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక హద్దునూర్ ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం పోలీస్ సిబ్బంది, వ్యవసాయ, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి ఆకస్మిక దాడులు చేశారు. సాగులో ఉన్న పత్తిపంటను నిశితంగా పరిశీలించగా దాదాపు రూ:1.70 లక్షల విలువచేసే 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పంటపొలంలో సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు బ్యాటరీల వెలుగుల మధ్య నిశితంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దాడులు చేసిన వారిలో స్థానిక పోలీస్ కానిస్టేబుళ్లు రవి, రాజశేఖర్, మోహన్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, ధనరాజ్, ఏఈఓ సాయి కిరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక...

**- మాజీ మంత్రి హరీష్ రావు...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మంగళవారం రాత్రి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలో జరుగుతున్న హజ్రత్ షేక్ శహబుద్దీన్ షహీద్ టర్కీ రహేమాతుల్లా 675వ ఉరుసు ఉత్సవాల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై, తాజా మాజీ సర్పంచ్ చిన్నా రెడ్డి, దర్గా ఉర్సు కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ లతో కలిసి ముఖ్య అతిధులుగా హాజరై దర్గా ను దర్శించి చాదర్, పూలు కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు వారిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఉరుసు సందర్భంగా వివిధ రాష్ట్రాల నుండి భారీ సంఖ్యలో భక్తులు, నగర వాసులు తరలి రావడంతో దర్గా ఆవరణలో కిక్కిరిసిపోయింది. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఖవ్వాలి కార్యక్రమంను హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు తో కలిసి తిలికించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ శేఖపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న జాతర కార్యక్రమం పట్ల ఉర్సు కమిటీ నిర్వహకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఖిజర్ యాఫై, చెస్మొద్దీన్ లను అభినందించి ఇంత పెద్ద ఎత్తున ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ వెంకటేశం నర్సిములు, సంజీవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు మోహియోద్దీన్, యాకూబ్, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ గడ్డమీది విజేందర్ రెడ్డి, తాజా మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు గ్రామాల అధ్యక్షులు నియోజకవర్గ ముఖ్య నాయకులు హరీషన్న అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అంగరంగ వైభవంగా శేఖాపూర్ ఉరుసు ఉత్సవాలు

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి...**

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి...**





**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిదధిలోని శేఖాపూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న హజ్రత్ షేక్ షాబుద్దీన్ షహీద టర్కీ రహేమాతుల్లా 675వ ఉర్స్ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.. సిద్దం.ఉజ్వల్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని అత్యంత భక్తి శ్రద్దలతో దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్ధనలు చేసి చాదర్ సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శేఖాపూర్ గ్రామంలో షాబుద్దీన్ షహీద ఉర్స్ ఉత్సవాలు ప్రతి ఏటా వైభవంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, శేఖాపూర్ గ్రామ మాజీ యం.పి.టి.సి నర్సింహులు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇమామ్ పటేల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,అక్బర్, హర్షవర్ధన్ రెడ్డి, అశ్విన్ పాటిల్, జగదీశ్వర్ రెడ్డి, నథానెయల్, అరుణ్, బి.మల్లికార్జున్, హర్షద్ పటేల్, రాజు నాయక్, రవీందర్ చౌహన్, హాఫీజ్, అక్షయ్ జాడే, జుబెర్ పటేల్, బి.గోపాల్, గౌసోద్దీన్ పటేల్, నిజాం, జగన్, రబ్బానీ, దర్గా కమిటీ నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆయా మండలాల నాయకులు, మాజీసర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేఖపూర్ ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల పరిధిలోని శేఖాపూర్ గ్రామంలో జరుగుతున్న హజ్రత్ షేక్ శహబుద్దీన్ షహీద్ టర్కీ రహేమాతుల్లా 675వ ఉరుసు ఉత్సవాల్లో ఆల్ ఇండియా మజ్లిస్- ఎ- ఇత్తెహాదుల్-ముస్లిమీన్ తరపున కార్వాన్ అసెంబ్లీ సభ్యుడు, సంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ కౌసర్ మొహియుద్దీన్ జహీరాబాద్ మజ్లిస్ అధ్యక్షుడు ముహమ్మద్ అథర్ అహ్మద్, మజ్లిస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి దర్గా షరీఫ్‌కు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్-ముస్లిమీన్ అధ్యక్షుడు, హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ, చాంద్రాయణ గుట్ట శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఒవైసీ ఆరోగ్యం, శ్రేయస్సు, దీర్ఘాయుష్షు, జమాత్ విజయం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు వారిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ సీనియర్ నాయకులు యామీన్ ఖాన్, మొహియుద్దీన్ ఘోరీ, అజ్మత్ పాషా, మహ్మద్ షాకీర్, మహ్మద్ జాహిద్, మాజిద్ పటేల్, షేక్ ఇలియాజ్, సయ్యద్ మొహసిన్, మహ్మద్ షఫీ, మహమ్మద్ ముజీబ్, మహ్మద్ షఫీ, మహమ్మద్ షరీఫ్, మహమ్మద్ హుస్సేన్, ఫకీర్ పాషా, షౌకత్ మహ్మద్ పటేల్, ఫకీర్ పాషా, సయ్యద్ రిజ్వాన్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న 311.20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**- వివరాలు వెల్లడించిన చిరాగ్ పల్లి ఎస్ఐ కె. రాజేందర్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాష్ట్ర సరిహద్దులో గల మాడ్గి గ్రామ శివారులోని ఆర్ టి ఏ చెక్ పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై చిరాగ్ పల్లి పోలీసులు, సివిల్ సప్లాయ్ అధికారులు సంయుక్తంగా తఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్ లోని శంకర్ పల్లి నుంచి గుజరాత్ రాష్ట్రానికి 311.20 క్వింటల్ల రేషన్ బియాన్ని అక్రమంగా తరలించే క్రమంలో పట్టుకున్నట్లు చిరాగ్ పల్లి ఎస్ ఐ కె. రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన రేషన్ బియ్యంతో పాటు లారినీ స్వాధీనం చేసుకున్నట్లు వారు వెల్లడించారు. బియ్యాన్ని అక్రమంగా తరలించే ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించనైనదని వారు తెలిపారు. పట్టు బడిన రేషన్ బియ్యం విలువ సుమారు రూ. 9,95, 840 ల వరకు ఉంటుందని ఎస్ఐ కే. రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్

**- జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ గౌస్ చిస్తీ నియామకం**



**వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 10 :**
నారాయణ్ ఖేడ్ ప్రాంతీయ కార్యాలయం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ జాతీయ అధ్యక్షులు మహతాబ్ రాయ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఇండియా ఇన్చార్జి బి సర్వేందర్ వారి ఆదేశానుసారంగా ఈ రోజు బుధవారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర కార్యదర్శి గౌస్ ఛిస్తి కి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రహీమ్ నియమించారు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన మొహమ్మద్ గౌస్ చిస్తీ ను నియమిస్తున్నట్లు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ స్టేట్ చైర్మన్ అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గత సంవత్సరం నుండి రాష్ట్ర కార్యదర్శిగా పలు కార్యక్రమాలు చేసి మెంబర్షిప్ పెంచి వివిధ మండలాలలో కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగింది సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించుటకు తన వంతు కృషి చేయడం జరిగిందని అందుకోసం సమాజసేవకు మరింత కృషి చేయడానికి, జిల్లాలో మెంబర్షిప్ లు పెంచి ప్రతి మండలాలలో, డివిజన్లలో, జిల్లాలో పూర్తి స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడానికి నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగిందని రాష్ట్ర చైర్మన్ రహీం తెలిపారు. గౌస్ చిస్తీ మాట్లాడుతూ తనపై నమ్మకముతో నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కమిషన్ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మొహమ్మద్ గౌస్ చిస్తీ తెలిపారు.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10**
జిల్లాలో ఈ నెల 15వ తేదీ నుండి జిల్లాలో జరగనున్న యు.డి.ఐ.డి./ సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15, 18, 22, 23 తేదీలలో లోకో మోటర్, 16వ తేదీన సికిల్ సెల్, 17, 24 తేదీలలో వినికిడి లోపం, 25వ తేదీన మానసిక ఆరోగ్యం/మేథో వైకల్యం, 26వ తేదీన తక్కువ దృష్టి/దృష్టిలోపం సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల దివ్యాంగులు శిబిరానికి హాజరు అవుటకు ముందు మీ – సేవా కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని సంబంధిత పత్రాలతో ఆయా తేదీలలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# ఆరోగ్యం బాగో లేకుంటే పుస్తెల తాడు అమ్ముకునే పరిస్థితి

**- ఆరోగ్య శ్రీ ద్వారా పేదలను ఆదుకోవాలి**

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
పేద ప్రజలకు ఏమైనా ఆరోగ్య పరిస్థితి బాగా లేకుంటే ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో చివరకు పుస్తెలతాడు అమ్ముకొని వైద్య చికిత్సలు చేయించుకునే పరిస్థితి నెలకొందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుచేతనే రాష్ట్ర ప్రభుత్వం పేదల అండగా నిలిచేలా, అనారోగ్యంతో ఆసుపత్రి చేరే పేదల కోసం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ప్రత్యేక వైద్య సేవలు అందించాలని కోరారు. ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం చేపట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 9 లక్షల 57 వేల రూపాయలు విలువ చేసే 41 చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో చేరిన పేదలు, వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకుంటే ఖర్చైన మొత్తంలో 20 నుండి 30 శాతం మాత్రమే డబ్బులు వస్తున్నాయని తెలిపారు. కావున అత్యవసర సమయాల్లో అండగా నిలిచేందుకు ప్రజలు సైతం ఆరోగ్య ఇన్సూరెన్స్ లు చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు భీమ్ సన్ రెడ్డి జోగు రవి. దయాకర్.సంతోష్. సత్యనారాయణ. రఘుపతి . దినేష్ మాటోలీయా. దాము. తదితరులు పాల్గొన్నారు.

## గణపతి చందా ఇవ్వలేదని నాలుగు కుటుంబాల కుల బహిష్కరణ

**జగిత్యాల వెలుతురు సెప్టెంబర్ 10:**
జగిత్యాల రూరల్ మండలం కల్లెడలో అనాగరిక ఘటన జరిగింది. గణపతి చందా ఇవ్వలేదని నాలుగు కుటుంబాలను కుల బహిష్కరణ చేసారు. గణేష్ చందా ఇవ్వలేదని గ్రామానికి చెందిన అరుణ్, గంగ లచయ్య, అంజి,సూర్య వంశీ ల నాలుగు కుటుంబాలను కులం నుండి కుల పెద్దలు బహిష్కరించారు. కుటుంబాలతో ఎవరు మాట్లాడకూడదని ఊర్లో డప్పు చప్పుల్లతో దండోర వేసారు. వెలివేసిన కుటుంబాలతో ఎవరైన మాట్లాడితే 25 వేల జరిమానా హుకుం జారీ చేసారు. ఆ కుటుంబాలతో అ కులానికి చెందిన ఎవరైనా మాట్లాడినట్లు సమాచారం అందించిన వారికి 5 వేల నజరాణ ప్రకటించారు. భక్తితో దేవుడికి కొబ్బరికాయ కొట్టేందుకు వస్తే 1,116 ఇచ్చిన తర్వాతనే కొట్టాలని తేల్చి చెప్పడంతో అది కాస్త కుల బహిష్కరణకు దారి తీసింది. బాధిత కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేసాయి.

# క్రీడలతో వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది

**- పార్లమెంట్ ఇంచార్జ్ జి శుక్లవర్ధన్ రెడ్డి**

**- హజ్రత్ షేక్ శహబుద్దిన్ మెగా వాలీబాల్ విజేత జట్టుకు ట్రాఫి నగదు బహుకరణ**



**జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని శేకపూర్ గ్రామంలో హజ్రత్ షేక్ శహబుద్దిన్ మెగా వాలీబాల్ ట్రాఫీ సీజన్. 4(2025) దిడిగి ఫ్రెండ్స్ విజేతగా నిలిచింది. గత నాలుగు సంవత్సరాలుగా ఉర్సు ఉత్సవాలకు ఒక రోజు ముందు క్రీడలను నిర్వహించి క్రీడకలరులను ప్రోత్సహిస్తారు. ఫైనల్ విజేతగా నిలిచిన దిడిగి ఫ్రెండ్స్ జట్టుకు ఆకర్షణీయమైన ట్రాఫీతో పాటు నగదు బహుమతిని



పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి, పవార్ శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా అందించారు. రన్నరప్ జట్టు అయిన అల్గోల్ టెంరిస్ జట్టుకు మాజీ ఎంపిటిసి దేశెట్టి పాటిల్, న్యాయవాది నతనియల్, ఆచార్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ట్రాఫితో పాటు నగదు బహుమానం అందించారు. తృతీయ స్థానంలో నిలిచిన రాయపల్లి జట్టుకు కాంగ్రెస్ నాయకులు రాథోడ్ ప్రేమ్ సింగ్, ఇనాయత్ పటేల్ మల్చేల్మా చేతుల మీదుగా ట్రాఫీతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ జమిల్, ఇనాయత్ పటేల్ లకు నిర్వాహకులు ఘనంగా శాలువా పులమలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ శుక్లవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని, క్రీడల్లో రాణించిన ఎందరో యువత నేడు స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణిస్తున్నరాని, భవిషత్తులో తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఇలాంటి మరిన్ని టౌర్నీలు జరిగేవిధంగా తోడ్పాటు అందిస్తామని, శేకపూర్ గ్రామ ప్రజలకు హజ్రత్ షేక్ శహబుద్దిన్ 675 వ జాతర ఉత్సవ శుభాకాంక్షలు తెలువుతున్నానని, భవిష్యత్తులో కూడా ఇలాగే ఐకమత్యంగా ముందుకు వెళ్లి అనేక విజయాలు సాధించలని, గతంలో మా నాన్న ఎంపిటిసిగా ఉన్నప్పుడు శేకపూర్ గ్రామంతో ప్రత్యేక అనుభందం ఉండేదని, ఇప్పుడు దానికి వారసులుగా మేము ముందుకు వెళ్ళడానికి శయశక్తులు ప్రయత్నిస్తానని అన్నారు. కార్యక్రమంలో ఉర్సు కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చష్మోద్దీన్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జమిలోద్దీన్, జిల్లా ఎస్టీ కాంగ్రెస్ నాయకులు రాథోడ్ ప్రేమ్ సింగ్ జిడిగడ్డ తండా, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ ఖుర్షిద్ మియా, మొహమ్మద్ అరిఫ్ అలీ, మహేబూబ్ పాష సదర్, జావిద్ ముసవలె, ముజాహిద్ ముసవలె, ఇనాయత్ పటేల్ మల్చేల్మా, మొయిజ్ లష్కరి, నవాజ్ పటేల్, అబ్దుల్లా సిద్దిఖీ, అసద్ యఫై, అమెర్ యఫై, షాకిర్ ఓస్తద్, మొహమ్మద్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

# పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10**
తెలంగాణ సాయుధ, భూ పోరాట ఉద్యమంలో కీలకపాత్ర పోషించి పెత్తందారుల అణిచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెత్తందారుల అణచివేతను ప్రశ్నించిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిందని, సాగు చేసే వారికి భూమి కోసం ఉద్యమించిందని తెలిపారు. తెలంగాణ భూ పోరాటానికి నాంది పలికిన మొదటి వ్యక్తి చాకలి ఐలమ్మ అని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న





ఇంది రమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరవుతారని, ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా నిరుపేదలకు 10 లక్షల రూపాయల వరకు విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టుదల, ఏకాగ్రతతో పని చేస్తే సామాన్యుడు కూడా సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలువచ్చని అన్నారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10**
ప్రభుత్వం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, హాజీపూర్ మండలం గుడిపేట లో చేపట్టిన ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన వైద్య సేవలను అందించేందుకు జిల్లా కేంద్రంలో ప్రభుత్వాసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య



కళాశాలను ఏర్పాటు చేసేందుకు 216 కోట్ల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ డి.ఈ. సజ్జత్ బాషా, ఈ.ఈ. లక్ష్మినారాయణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్ల పరిశీలన

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 10**
2027 సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ప్రజల సౌకర్యార్థం పుష్కర ఘాట్లను పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల గోదావరి పుష్కర ఘాట్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లతో కలిసి, మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలోని పుష్కర్ ఘాట్ ను మండల తహసిల్దార్ రఫతుల్లా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద పరిస్థితులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గత పుష్కరాలలో గోదావరి నదిలో పుష్కర స్నానం చేసిన భక్తుల సంఖ్య, భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్టాళ్లు, త్రాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్ ఇతర ఏర్పాట్ల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# కరీంనగర్ దత్త పుత్రుడు విశ్వనాథ





**కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 10:**
సాహితీ క్షేత్రంలో శిఖర స్థాయికి ఎదిగిన జ్ఞాన పీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ కరీంనగర్ జిల్లాకు దత్త పుత్రుడని సాహితీ వేత్త గంద్ర లక్ష్మణ రావు పేర్కొన్నారు. శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల కరీంనగర్ లో విశ్వనాథ సత్యనారాయణ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వారు విశ్వనాథతో కరీంనగర్ జిల్లాకు ఉన్న అనుబంధం గురించి ప్రసంగించారు. కరీంనగర్ ప్రాంత అస్తిత్వాన్ని, సంస్కృతిని, భాషను ఆయన ప్రేమించారని, గౌరవించారని, ఆయనను కరీంనగర్ సాహితీ లోకం దత్త పుత్రునిగా భావిస్తుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానాచార్యులు ఆచార్య కలువకుంట రామకృష్ణ మాట్లాడుతూ విశ్వనాథ వంటి ఉద్దండ సాహితీ వేత్తలు కళాశాలకు వన్నె తెచ్చారని, అటువంటి వారి రచనల వలన కళాశాల సాహిత్య కల్పవృక్షంగా మారిందని అన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. బూర్ల చంద్ర శేఖర్ మాట్లాడుతూ విశ్వనాథ సంప్రదాయంలో విప్లవాత్మక భావాలు కలిగిన వ్యక్తి అన్నారు. అనంతరం విశ్వనాథ సాహిత్య ప్రశ్నావళిలో గెలుపొందిన విద్యార్థులకు పుస్తకాలను బహుమతిగా అందించారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతి నీలం శ్రీనివాస్, పీజీ సమన్వయకర్త మధు రాజేష్, తెలుగు అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా.రాపర్తి శ్రీనివాస్, మెట్టు వేంకటేశ్వర్లు, డా. పాత అశోక్, డా. పుప్పాల చైతన్య, డా. పురస్తుల అనిల్, పొరండ్ల శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ




**రంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 10:**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 40వ వర్థంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్థంతి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన ఐలమ్మ క్రిష్టాపురం గ్రామం, రాయపర్తి మండలం, వరంగల్ జిల్లాలో జన్మించిందని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ భూమినాది, పండించిన పంటనాది, తీసుకెళ్లడానికి దొరెవ్వడు, నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు, అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. 1940-44 మధ్య కాలంలో విస్నూర్ లో దేశ్ ముఖ్, రజాకర్ల అరాచకాల పై ఎదురు తిరిగి ఎర్రజెండా పట్టిందని తెలిపారు. ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి కేషురామ్, వివిధ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ



**మేడ్చల్-మల్కాజ్‌గిరి వెలుతురు సెప్టెంబర్ 10:**
సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తిదాయక మని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, వివిధ కుల సంఘాల ప్రతినిధుల తో కలసి అదనపు కలెక్టర్ రాధిక గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం తన జీవితాన్ని త్యాగం చేసారని, ఆమె పోరాటం కేవలం ఒక వర్గానికే




కాకుండా సమాజంలోని ప్రతిఒక్కరికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసీ వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి కాంతమ్మ, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం,కాషాయ జండానే గాడ్ ఫాదర్ గా నమ్ముకున్న వ్యక్తికి

# బిజెపి రాష్ట్ర కమిటీలో చోటు దక్కకపోవడం శోచనీయం ...!

**సిరిసిల్ల వెలుతురు సెప్టెంబర్ 10:**
ప్రతాప రామకృష్ణ భారతీయ జనతా పార్టీ ఏ ఊపిరిగా భావించి అహర్నిశలు పార్టీ కోసం గత 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉమ్మడి కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలో నాటి కాంగ్రెస్, టిడిపి, బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలతో పోరాడి భారతీయ జనతా పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ వచ్చిరాజన్న సిరిసిల్ల జిల్లాలో భారతీయ జనతా పార్టీని తన ప్రాణ సమానులైన కార్యకర్తలతో కలిసి ఒక తిరుగులేని శక్తిగా నిలబెట్టారు, ప్రజా ప్రతినిధిగా ఎంపిటిసి, సర్పంచ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బీజేపీ లో మూడు సార్లు జిల్లా అధ్యక్ష పదవి మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గా ఉన్న అనుభవం రాష్ట్రంలో ఎవ్వరు చేయనిది 09 సంవత్సరాలు జిల్లా అధ్యక్షుడిగా, 02 సంవత్సరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గా చేశారు, ఇవన్నీ గ్రహించి మన పార్టీ పెద్దలు, రాష్ట్ర నాయకత్వం ఈసారి ఎలానైనా ప్రతాప రామకృష్ణ కి రాష్ట్ర కమిటీలో చోటు దక్కుతుందని హామీ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనేక ప్రజా



ప్రతినిధులు, సొంత జిల్లాలో వరుసగా సర్పంచులను, ఎంపీపీలను, కౌన్సిలర్లు ని, వైస్ చైర్మన్ ని సాధించడంలో కీలక పాత్ర మొన్న జరిగిన ఏమ్మెల్యే మరియు ఎంపి ఎలక్షన్స్లో గణనీయమైన ఓటు బ్యాంకు పెరగడంలో కృషిచేసిన వ్యక్తి ఏమ్మెల్సీ ల గెలుపుకు కృషి చేసిన వ్యక్తి ని రాష్ట్ర కమిటీ కి పరిగణ లోకి తీసుకోకపోవడం హేయమైనది.. సంస్థాగతంగా ఎలాంటి అనుభవం లేని వ్యక్తులకి కమిటీలో కీలక పదవులు దక్కడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. నక్సల్స్ గుండెల్లో బులెట్ దించిన వెనక్కు తగ్గకుండా పార్టీయే కుటుంబంగా, కార్యకర్తలే కుటుంబ సభ్యులుగా మెలిగిన ఒక నికార్సైన కార్యకర్తకి దక్కాల్సిన గౌరవం ఎక్కడ? ... ఇలాంటి నేతకే అన్యాయం జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త పరిస్థితి ఏంటి?, అనుభవం లేని వారిని అందలం ఎక్కించడం వెనుక ఆంతర్యమేమిటి? ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి రాష్ట్ర కమిటీ లో చోటు ఇవ్వకుండా అడ్డుకుంది ఎవరు? రాష్ట్ర నాయకత్వం ఇప్పటికైనా ఆలోచించాలి. ప్రతాప రామకృష్ణ అన్నకు రాష్ట్ర కమిటీలో చోటు కల్పించాలి.

## నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి

# క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది

- సీఎం ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాం
- నేపాల్ లోని 12 ప్రాంతాల్లో చిక్కుకున్న 217 మంది తెలుగువారు
- గురువారం మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి ప్రత్యేక విమానం ద్వారా ఆంధ్రుల తరలింపు
- సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

**అమరావతి వెలుతురు సెప్టెంబర్ 10:**
నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని రేపు సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని విద్య, ఐటీ, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సచివాలయం నాలుగో బ్లాక్ లోని పబ్లిసిటీ సెల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్



మాట్లాడుతూ.. ఉదయం నుంచి గౌరవ సీఎం ఆదేశాల మేరకు నేపాల్ లో ఉన్న పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించాం. అక్కడ తెలుగువారు ఎలా ఉన్నారు, వాళ్ల పరిస్థితి ఏంటి అని, తిరిగి వారిని ఆంధ్ర రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు మాకు చెప్పారు. ఉదయం నుంచి నేను ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాం. హోం మంత్రి అనిత, మంత్రి దుర్గేష్ అనంతపురం సభ నుంచి నేరుగా అమరావతికి వచ్చారు. మేం ముగ్గురం పరిస్థితిని మానిటరింగ్ చేశాం. ఏపీ భవన్ లో ఎమర్జెన్సీ సెల్ ఏర్పాటుచేసి ఒక సింగిల్ నెంబర్ ద్వారా తెలుగువారిని సంప్రదిం చాం. ఎవరైతే ఆ నంబర్ కు ఫోన్ చేశారో.. ఒక ట్రాకర్ మెయింటైన్ చేసి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిస్థితిని సమీక్షించాం. వారికి అందుతున్న ఆహారం, నీరు, విద్యుత్ సదుపాయాలపై రియల్ టైంలో ఆరా తీశాం.

**నేపాల్ లోని 12 ప్రాంతాల్లో చిక్కుకున్న 217 మంది తెలుగువారు**

ఢిల్లీలో ఉన్న కంట్రోల్ సెంటర్ ద్వారా టీడీపీ ఎంపీ సానా సతీష్, ఏపీ భవన్ అధికారి అర్జే శ్రీకాంత్ రియల్ టైంలో మానిటరింగ్ చేశారు. ఇప్పటికే మా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం 217 మంది ఆంధ్రులు 12 ప్రాంతాల్లో చిక్కుకుని ఉన్నారు. వీరంతా హోటళ్లలో కాని, వేరే పట్టణాల్లో కానీ ఉన్నారు. ఇందులో సుమారు 173 మంది ఖాట్మండూలో, 22 మంది హిటోడాలో, 10 మంది పోక్రాలో, 12 మంది సిమికోట్ లో ఉన్నారు. ఇది మేము టైం టూ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. ఇందులో సుమారుగా 118 మంది మహిళలు, 98 మంది మగవారు ఉన్నారు. అటు ఏపీ భవన్, ఇటు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా టైం టూ టైమ్ ఇటు ఎంబీసీతో, ఇతర అధికారులతో నిరంతరం సంప్రదింపులు చేశాం.



**గురువారం మధ్యాహ్నం ఖాట్మండూ నుంచి ప్రత్యేక విమానం ద్వారా తరలింపు**

ప్రధానంగా గురువారం ఖాట్మండూ నుంచి ఆంధ్రులను తీసుకువచ్చేందుకు గురువారం మధ్యాహ్నం ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక విమానం ఖాట్మండూలో దిగి, అక్కడి నుంచి ఆంధ్రులు అందరినీ మొదటి హాల్ట్ విశాఖ, రెండో హాల్ట్ కడపకు తీసుకువస్తాం. ఖాట్మండూతో పాటు సిమికోట్ లో ఉన్న 12 మందిని ఉత్తర ప్రదేశ్ సరిహద్దులో ఉన్న నేపాల్ గంజ్ ఎయిర్ పోర్ట్ కు గురువారం ఉదయం తరలిస్తాం. అక్కడి నుంచి రోడ్డుమార్గం ద్వారా వారు లక్నోకు వెళ్లి, అక్కడి నుంచి కమర్షియల్ ఫ్లైట్ ద్వారా తిరిగి వస్తారు. పోక్రాలో ఉన్న 10 మందిని గురువారం ఉదయం ప్రత్యేక విమానం ద్వారా ఖాట్మండూకి తీసుకువచ్చి, అక్కడి నుంచి ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన విమానం ద్వారా తిరిగి రాష్ట్రానికి వస్తారు. హిటోడాలో ఉన్న మరో 22 మంది రోడ్డు మార్గం ద్వారా బుధవారం రోజున రాత్రే బీహార్ సరిహద్దులోని రాక్సాల్ కు చేరుకున్నారు. వారికి కావాల్సిన ఇమ్మిగ్రేషన్ ఏర్పాట్లు కూడా చేశాం. వీరి సంరక్షణను ఏపీ భవన్ చూసుకుంటోంది.

**నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిని గురువారం సాయంత్రానికి క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ప్రభుత్వానిది**

గురువారం ఉదయం పది గంటలకు మేం తిరిగి సమావేశం అవుతాం. గురువారం మొత్తం మానిటరింగ్ చేసి ప్రతి ఆంధ్రుడు తిరిగి వచ్చేంత వరకు పనిచేస్తాం. కేవలం విశాఖ, కడపకే కాదు.. ప్రభుత్వం అందరినీ వారి వారి నివాసాలకు చేర్చుతాం. విమానాశ్రయంలో కూడా వారికి కావాల్సిన వాహనాలు ఏర్పాటుచేసి నేరుగా వారిని ఇంటివద్దకే చేర్చుతాం. ఈరోజు ఏపీ ప్రభుత్వం చాలా సీరియస్ గా తీసుకుని నేపాల్ లో చిక్కుకున్న ఆంధ్రులను తిరిగి తీసుకురావడం జరిగింది. మేం అందరం వాట్సాప్ గ్రూప్ కూడా ఏర్పాటుచేసుకున్నాం. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. ప్రతి రెండు గంటలకు ఒకసారి ముఖ్యమంత్రి గారికి పరిస్థితిని వివరించాం. గురువారం సాయంత్రం నాటికి అందరినీ క్షేమంగా ఇంటికి చేర్చే బాధ్యత ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.
నేపాల్ లో చిక్కుకున్న వారు మొదట కొంత ఆందోళనతో ఉన్నారు. మేం మాట్లాడిన తర్వాత కుదురుకున్నారు. అక్కడ నెలకొన్న భయానక పరిస్థితులను వారంతా వివరించారు. ఏపీ నుంచి మేం 12 గ్రూప్ లతో నిరంతరం మాట్లాడుతూనే ఉన్నాం. ఏవైనా సమస్యలు ఉంటే మమల్ని సంప్రదించాలని చెప్పాం. ఆందోళన లేకుండా మేం చూసుకున్నాం. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడుతో కూడా దాదాపు 12 సార్లు మాట్లాడడం జరిగింది. కేబినెట్ భేటీకి ముందు కూడా సంప్రదించాను. భారతీయులను తీసుకువచ్చే బాధ్యత రామ్మోహన్ నాయుడు తీసుకున్నారు. నేపాల్ లో చిక్కుకున్న తెలుగువారిలో ప్రధానంగా విశాఖ నుంచి 42 మంది, విజయనగరం నుంచి 34 మంది, కర్నూలు నుంచి 22 మంది ఉన్నారన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

**- చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**

**రంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 10:**
విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి శాసన మండలి చీఫ్ వీప్ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి , జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడుగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని అలంకరించారని, ధాకృష్ణన్ గారు ఆంధ్రా, బెనారస్ విశ్వవిద్యాలయాలకు వైస్ చాన్సలర్ గా కూడా పని చేశారని, సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని గౌరవించి వారి జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకువచ్చే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, పై చదువులకు ప్రోతహిస్తూ తల్లి తండ్రుల తర్వాత ఉపాద్యాయులదే బాధ్యత తీసుకుంటున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపద్యాయులుగా 207 మందికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేసిందన్నారు. సమాజంలో మార్పుకు ఉపాధ్యాయులే ముఖ్యమని, ఈ సందర్భంగా అందరికి




అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదే నని, అందరికీ మార్గదర్శకులు గురువులు అన్నారు.ఏ దేశ భవిష్యత్తు అయినా తరగతి గదిలోనే ఉంటుందన్నారు. ఒక ఇంజనీర్ ప్రాజెక్టులు నిర్మిస్తాడు, సైంటిస్ట్ రాకెట్లు తయారు చేస్తాడు, డాక్టర్ వైద్యం చేస్తాడు. కానీ వీరందరినీ తయారు చేసేది ఉపాధ్యాయులే అన్నారు.సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులను తయారు చేసేది ఉపాధ్యాయులని, గురువుకు సమాజంలో అత్యుత్తమ స్థానం ఇవ్వడం జరిగిందని, సమాజ నిర్మాతలు, మార్గదర్శకులు ఉపాధ్యాయులేనని, విద్యార్థి జీవితాన్ని మలుపు తిప్పేది ఉపాధ్యాయులేనని అన్నారు. చేవెళ్ళ శాసన సభ్యులు కాలే యాదయ్య మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదగడంలో ప్రత్యేకమైన స్థానం ఉపాధ్యాయులదేనని, మాడల్ స్కూల్స్ మరియు గురుకుల పాటశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజాన్ని అందించేది కేవలం ఉపాధ్యాయులేనని, ఎదుటి వారిని గౌరవించే ప్రవర్తనను విద్యార్థులకు నేర్పించేది విద్యను బోధించే ఉపాధ్యాయులేనని, సమాజంలో పెరుగుతున్న చెడు రుగ్మతలను పారద్రోలాడనికి ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి చాలా ఉత్తమమైనదని, విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగడానికి ఉపాధ్యాయుని బోధనలు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. అందరమూ కూడా ఒకనాడు విద్యార్థులమేనని, మనకు చిన్నప్పుడు విద్య నేర్పిన గురువులు వలనే మనందరికీ జ్ఞానం, విలువలు అబ్బినవని, మెరుగైన సమాజం ఉండాలంటే నాణ్యమైన విద్య ఉండాలని, విద్య వచ్చిన వారికి సమాజంలో మంచి గౌరవం ఉంటుందని, విద్యావేత్తలకే ఎక్కువ గౌరవం ఉంటుందని, అలాంటి విద్యావేత్తలను తయారు చేసేది గురువులేనని శాసన మండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి, దయానంద్ గుప్తా అన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన 207 మంది ఉపాధ్యాయులకు శాలువా, జ్ఞాపిక, మరియు ప్రశంసా పత్రం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సుశీందర్ రావు, మండల విద్యాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టిటిడి ఇవోగా సింఘాల్ బాధ్యతలు

**- రంగనాయక మంటపంలో వేదాశీర్వచనం**



**తిరుమల,సెప్టెంబర్10( వెలుతురు):**
టిటిడి ఈవోగా అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు ఆయన అలిపిరి మార్గంలో కాలినడకన తిరుమల చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ఈవోగా ప్రమాణం చేశారు. రంగనాయకుల మండపంలో ఆయనకు వేద పండితులు ఆశీర్వచనాలిచ్చారు. అనిల్ సింఘాల్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి శేషవస్త్రం కప్పి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ.. రెండోసారి ఈవోగా అవకాశం కల్పించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రెండోసారి అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అని పేర్కొన్నారు. కాలినడక మార్గంలో వస్తున్నప్పుడు భక్తులు కొన్ని సమస్యలు దృష్టికి తెచ్చారని తెలిపారు. వాటిని పరిష్కరించి మెరుగైన సేవలందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. తిరుమల పవిత్రతను కాపాడాలని సిఎం చంద్రబాబు నాయుడు తనకు సూచించారన్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. ఆయన సూచనల మేరకు తన సేవలను విస్తృతం చేస్తానని, సామన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఇదిలావుంటే బదిలీ అయిన ఈవో శ్యామలరావుకు ఆలయ అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా శ్యామలరావు మాట్లాడుతూ.. పూర్వ జన్మ సుకృతం ఉంటే తప్ప తితిదే ఈవోగా పనిచేసే భాగ్యం కలగదన్నారు. తనకు ఈవోగా పనిచేసే అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. 14 నెలల్లో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు- చెప్పారు. రాబోయే 25 సంవత్సరాల అవసరాలకు అనుగుణంగా సంస్కరణలు, అభివృద్ధి చేపట్టినట్లు- వివరించారు. బోర్డు సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.

# నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసులకు అండ

**- తెలంగాణ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు**



**హైదరాబాద్,సెప్టెంబర్10( వెలుతురు):**
నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అస్థిరత నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం అక్కడి పౌరులకు అండగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఒక ప్రత్యేక హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు, వారి కుటుంబ సభ్యులకు సహాయం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రస్తుతానికి, ఏ తెలంగాణ పౌరుడికి గానీ గాయాలు లేదా అదృశ్యమైనట్లు ఎలాంటి నివేదికలు అందలేదు. అయినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ముందుజాగ్రత్త చర్యలు చేపట్టింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ, అలాగే కాఠ్మండులోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకుంటూ, అక్కడ ఉన్న తమ పౌరుల భద్రతను, అలాగే వారిని సురక్షితంగా వెనక్కి రప్పించే ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. సహాయం కోసం తెలంగాణ పౌరులు ఈ క్రింది అధికారులను సంప్రదించవచ్చనిసూచించింది. ప్రైవేట్ సెక్రటరీ, రెసిడెంట్ కమిషనర్ లైజన్ హెడ్ వందన. ఫోన్: 91 9871999044. లైజన్ ఆఫీసర్ జి. రక్షిత్ నాయక్ ఫోన్: 91 9643723157. పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సిహెచ్. చక్రవర్తి.. ఫోన్: 91 9949351270. పౌరులందరూ అధికారిక ప్రకటనలను మాత్రమే అనుసరించాలని, ధృవీకరించని సమాచారాన్ని నమ్మవద్దని, ఇతరులకు పంపవద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తన ప్రజల భద్రత, సంక్షేమం పట్ల తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సందర్భంగా పేర్కొంది.

# ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇళ్లు

## - మంత్రి వివేక స్పష్టీకరణ



**సిరిసిల్ల,సెప్టెంబర్10( వెలుతురు):**
ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు మంత్రి వివేక్ వెంకటస్వామి. సిరిసిల్లలో సకలజనుల సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాళేశ్వర కట్టారు.. వాళ్ల హయాంలోనే కూలిందన్నారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పచ్చి అబద్దాలు చెబుతోందని విమర్శించారు. ఇరిగేషన్ పై కేటీఆర్ కు కనీస అవగాహన లేదన్నారు. కాంగ్రెస్ కట్టిన ఎల్లంపల్లి నుంచే గోదావరి నీళ్లు హైదరాబాద్ కు తరలిస్తామని చెప్పారు. కేసీఆర్ ఫ్యామిలీపై కవిత ఆరోపణలకు సమాధానం చెప్పాలని వివేక్ డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలతోనే తెలంగాణ వచ్చిందన్నారు మంత్రి వివేక్. యువకుల బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా తెలంగాణ ఇచ్చిందన్నారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు లక్ష ఇచ్చామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో సిరిసిల్లలో ఇసుక మాఫియా రాజ్యమేలిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్కిల్ డెవ్ లప్ మెంట్ తో యువతతలో నైపుణ్యం కల్పిస్తున్నామని చెప్పారు. పేద మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని.. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేసినా..సీఎం రేవంత్ రెడ్డి స్కీమ్స్ కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీ ప్రకారం 2లక్షల ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందన్నారు. సిరిసిల్లలో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేయాలని కోరుతున్నారు... తప్పకుండా వారికి అండగా ఉంటామని తెలిపారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్ లో కాక స్ఫూర్తితోనే కోట్లాడామని తెలిపారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**డాక్టర్ జె. వెంకటీ**
**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్**






**హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 10:**
బుధవారం రోజున యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ ఆడిటోరియంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, SPHO'S, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ జె. వెంకటీ DM &HO నేతృత్వంలో, ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది, ఈ శిక్షణ ప్రధానంగా క్రింది ప్రోగ్రాంలను మెరుగు పరచడం, సమీక్ష జరపడం జరిగింది. ముఖ్యంగా జిల్లాలో నూతనంగా నియమించబడిన వైద్యాధికారులకు అన్ని కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్య కార్యక్రమాలు:
ప్రసవ, స్త్రీ మరియు శిశు ఆరోగ్యము
సమగ్ర టీకా కార్యక్రమము (UIP)
జనని శిశు సురక్షా కార్యక్రమము (JSSK)
రాష్ట్రీయ బాల సౌర్య కార్యక్రమము (RBSK)
జనని సురక్ష యోజన (JSY)
ప్రధాన్ మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (PMSMA)
అసంస్థాన కారణాలు (NCDs)
క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు నివారణ మరియు నియంత్రణ (NPCDCS)
ప్రధాన్ మంత్రి జాతీయ డయాలిసిస్ కార్యక్రమము (PMNDP)
జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమము (NMHP)




సమగ్ర వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమం (IDSP)
జాతీయ టిబి నియంత్రణ కార్యక్రమము (RNTCP)
జాతీయ కుష్టు రోగ నిర్మూలన కార్యక్రమము (NLEP)
జాతీయ వెక్టర్ వ్యాధి నియంత్రణ కార్యక్రమము (NVBD-CP)
జాతీయ ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమము (NACP)
అన్ని కార్యక్రమాలపై సమీక్ష జరపడం జరిగింది.

వచ్చే నెల అక్టోబర్ 12 నాడు జరిగే పల్స్ పోలియో టీకాలు విజయవంతం చేయాలని డా: వెంకటి డీ ఏమ్ హెచ్ ఓ కోరారు. 0-5 సంవత్సరాల లోపు వయస్సుగల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని కోరారు. నవజాత శిశు వులకు కూడా వేయాలని కోరారు. అక్టోబర్ 12 నాడు ఆదివారం పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారు. అక్టోబర్ 13 నుండి 15వరకు గృహ సందర్శన చేసి పోలియోబూత్ లలో పోలియో చుక్కలు వేసుకొని పిల్లలకు ఇంటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారు. ప్రతి ఇంటి ఇంటి కి వెళ్ళి సర్వే చేసి 0 నుండి ఐదు సంవత్సరాలు లోపు పిల్లల వివరాలు సేకరించి ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ శిక్షణ ద్వారా నూతనంగా నియమించబడిన వైద్యులకు, UPHC సిబ్బంది సామర్థ్యాలను పెంచి, సమగ్ర ఆరోగ్య సేవలు అందించి, NHM ప్రోగ్రాం విజయవంతంగా అమలులో భాగస్వామ్యమవ్వడం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని , జిల్లాలో అన్ని ఆరోగ్య కార్యక్రమాలు, పథకాల లక్ష్య సాధనలో వైద్యులు, ఇబ్బంది కృషి చేయాలి కోరారు. ప్రోగ్రాం విజయవంతంగా అమలులో భాగస్వామ్యమవ్వడం ప్రతి ఒక్కరు బాధ్యత అని కోరారు. ఈ కార్యక్రమంలో Dr. జయమాలినీ Addl DM & HO ,Dr. శ్రీధర్ DIO, Dr .శ్రీకాళ పిఓ, BDK,Dr . అశ్రీత రెడ్డి, పిఓ NCD, పోగ్రామ్ ఆఫీసర్స్, spho's, UPHC వైద్యులు, జిల్లా మీడియా అధికారి జక్కుల రాములు, super-visory సిబ్బంది పాల్గొన్నారు.



# సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు

వాహన మిత్ర పథకం ప్రారంభించి.. ఒక్కో ఆటో డ్రైవర్‌కు రూ.15వేలు చొప్పున ఇస్తామని చంద్రబాబు తెలిపారు.'సూపర్ సిక్స్.. సూపర్ హిట్' పేరిట కూటమి పార్టీల ఆధ్వర్యంలో అనంతపురంలో నిర్వహించిన బహిరంగసభలో సీఎం ప్రసంగించారు. సూపర్ 6 హామీలు నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాం. జవాబుదారీతనం, బాధ్యత కలిగిన ప్రభుత్వం మాది. ఎన్ని కష్టాలు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నాం. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కూటమికి 95శాతానికి పైగా స్ట్రయిక్ రేట్ ఇచ్చి చరిత్ర తిరగరాశారు. తెలుగు తమ్ముళ్ల స్పీడు.. జనసేన జోరు.. కమలదళం ఉత్సాహానికి ఎదురుందా? నిర్వీర్యమైన వ్యవస్థను సరిదిద్ది పాలనను గాడిలో పెడుతున్నాం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి వరకు 5 కోట్ల మంది ఉచితంగా బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు పథకం జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తోంది. ఎంతమంది పిల్లలుంటే అంత మందికి రూ.15వేలు ఇచ్చాం. తల్లికి వందనం అమలు చేసి తల్లుల నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం అని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్ల మంది లబ్ధి పొందారు. రైతన్నకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ తెచ్చాం. 47 లక్షల మంది రైతుల ఖాతాల్లో నగదు జమ చేశాం. దీపం-2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం కాబట్టే దీపం పథకం సూపర్ హిట్ అయింది. మెగా డీఎస్సీ ద్వారా 16,347 టీ-చర్ ఉద్యోగాలు భర్తీ చేశాం అని చంద్రబాబు తెలిపారు. ఫేక్ రాజకీయాలతో మోసం చేయాలని వైకాపా చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఉనికి కోల్పోతోంది. పార్టీ ఆఫీసులు మూసుకొని.. సోషల్ మీడియా ఆఫీసులు తెరిచారు. ఎన్నికల సమయంలో సిద్ధం.. సిద్ధం అని ఎగిరిపడ్డారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానని అంటున్నారు. రాజకీయాల్లో ఓనమాలు తెలియని వ్యక్తి.. ప్రతిపక్ష హోదా అడుగుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చేది నేను కాదు.. ప్రజలు. అసెంబ్లీకి రాని వ్యక్తులు రాజకీయాలకు అర్హులా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా.. రప్పా రప్పా అంటూ రంకెలేస్తున్నారు. రప్పా రప్పా అంటే చూస్తూ ఊరుకుంటామా?.. ఇక్కడ ఉన్నది సీబీఎన్. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన 10 నిమిషాల్లో పోలీసులు వస్తారని హెచ్చరించారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల్లో వైకాపా బెండు తీశారు. సీమలో 52 సీట్లకు.. 45 సీట్లు- కూటమి ప్రభుత్వమే గెలిచింది. హింసారాజకీయాలు చేస్తే.. చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది. వైకాపా అధినేతది ధృతరాష్ట్ర కౌగిలి.. ఆయనను నమ్మితే నాశనమే. అనంతపురం అభివృద్ధికి బ్లూప్రింట్ తయారు చేశాం. హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు కుప్పానికి తీసుకెళ్లాం. ఐదేళ్లలో వైకాపా చేయలేని పనిని.. 100 రోజుల్లో పూర్తి చేశాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు.. రతనాల సీమ. రాయలసీమలో శాశ్వతంగా కరవు నివారిస్తాం. రాష్ట్రాభివృద్ధి



కోసం నేను, పవన్ కల్యాణ్ అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నాం. మా సంకల్పానికి నరేంద్రమోదీ అండగా ఉన్నారని చంద్రబాబు తెలిపారు. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని అన్నారు. తెదేపా, జనసేన, భాజపా కార్యకర్తలు కాలర్ ఎగరేసుకొని తిరిగేలా పాలన అందిస్తున్నాం. ఏపీకి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు. మనం పాలకులం కాదు.. సేవకులం. అవినీతి మన దరి చేరనీయకూడదు. మూడు పార్టీల కార్యకర్తల్లో ఐకమత్యం ఉండాలి. రాష్ట్రంలో హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీ- ఉండాలనేదే నా లక్ష్యం. అందరి క్షేమం కోసం పీ4 తీసుకొచ్చాం. నా చివరి శ్వాస ఉన్నంతవరకూ పేదల కోసమే పనిచేస్తా. కూటమి పాలనలో అభివృద్ధి, సంక్షేమం సూపర్‌హిట్. ఏపీని అన్నింటా సూపర్‌హిట్ చేద్దాం.. దేశంలోనే నంబర్‌వన్ చేద్దాం. ప్రజల దీవెనలతో ఈ కాంబినేషన్ కొనసాగుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో అధికారం చేపట్టాక 3 పార్టీలు కలిసి నిర్వహిస్తున్న తొలిసభ కావడంతో కార్యకర్తలు భారీగా తరలించ్చారు. జనసేన అధినేత, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, పలువురు కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

## ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్ సిక్స్ అమలు

ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సూపర్‌సిక్స్ హామీలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాయలసీమను రతనాల సీమగా మార్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పించాం. ఒకే రోజు రికార్డుస్థాయిలో గ్రామసభలు నిర్వహించాం. కోటి మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టాం. శాంతి భద్రతలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నాంఅని తెలిపారు. ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తున్నామని అన్నారు. అనుభవజ్ఞుడైన సిఎం చంద్రబాబు నాయకత్వంలో ఎపి పురోగమిస్తోందని అన్నారు. ఆయన దార్శనికత రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకుని వెళుతోందన్నారు. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు. శివతాండవాన్ని వినిపించిన నేల ఇది.. ఎందరో కవులు, కళాకారులు పుట్టిన నేల ఇది.. సీమకు ఎప్పుడూ కరువు కాలం, ఎండా కాలమే.. దీన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నాం అన్నారు.. రాయలసీమకు ఎప్పుడూ ఒకటే సీజన్ కరవు సీజన్ అన్న ఆయన.. పార్టీలు వేరైనా, ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సూపర్ సిక్స్ హామీలతో ఎన్నికల్లో ఘన విజయం సాధించాం అన్నారు.. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తికీ 25 లక్షల రూపాయల ఆరోగ్య భీమా అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు..

4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామని పేర్కొన్నారు. 1,005 కోట్ల రూపాయలతో పీఎం జన్ మన్ పథకం ద్వారా 625 గిరిజన గ్రామాలను అనుసంధానించి రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం.. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో డోలీ మోతలు ఉండవని హామీ ఇస్తున్నాం అన్నారు.. రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నాం.. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు దక్కేలా చేస్తున్నాం, ఎవరూ పొరుగు రాష్ట్రాలకు వెళ్లకుండా ఇక్కడే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు చేశాం అన్నారు.. ప్రజా ప్రయోజనాల కోసం ఐక్యంగా కూటమి పార్టీలు కలిసి కొనసాగుతాయని స్పష్టం చేశారు.. రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తాం.. ఏపీని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని అన్నారు. అనంతపురంలోని ఇంద్రప్రస్థ మైదానంలో నిర్వహించనున్న ఈ సభకు హాజరయ్యేందుకు మూడు పార్టీల కార్యకర్తలు, నేతలు, ప్రజలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి బస్సులు, కార్లు, ఇతర వాహనాల్లో అక్కడికి చేరుకున్నారు. దీంతో అనంతపురంలో సందడి వాతావరణం నెలకొంది. సభా ప్రాంగణాన్ని తెదేపా, జనసేన, భాజపా జెండాలతో తీర్చిదిద్దారు. ఈ సభకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఈ సమావేశంలో నేతలు వివరించారు. 'సూపర్ సిక్స్- సూపర్ హిట్' నినాదాలతో సభా ప్రాంగణాన్ని కార్యకర్తలు హోరెత్తించారు.

# ఐశ్వర్య బాటలో అభిషేక్ బచ్చన్

**- ఎఐ సాయంతో అశ్లీల కంటెంట్ తయారీ**

**- ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10( వెలుతురు):**
బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ బుధవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన పబ్లిసిటీ-, పర్సనాలిటీ- హక్కులకు రక్షణ కల్పించాలని న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. కొన్ని వెబ్‌సైట్‌లు తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు వాడుకుంటున్నాయని.. వాటిని ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. కొందరు వ్యక్తులు ఏఐతో అభిషేక్ ఫొటోలు క్రియేట్ చేసి అశ్లీల కంటెంట్‌కు ఉపయోగించుకుంటున్నట్లు- నటుడి తరఫు న్యాయవాది ప్రవీణ్ కోర్టుకు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలు కోర్టుకు సమర్పించినట్లు- చెప్పారు. ఇక సోషల్ మీడియాలో వైరలవుతోన్న ఏఐ ఫొటోలు, వీడియోలు సెలబ్రిటీలకు తలనొప్పిగా మారాయి. తాజాగా ఇదే విషయంపై అభిషేక్ సతీమణి, నటి ఐశ్వర్యారాయ్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అనుమతి లేకుండా తన ఫొటోలను, పేరును ఉపయోగించేందుకు వీలులేకుండా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును కోరారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఐశ్వర్య పేరు, ఫొటోలు ఉపయోగించకుండా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది.



https://epaper.velthuru.com

# వెలుతురు

cinema

## మిరాయ్‌లో ట్రైన్ సీక్వెన్స్ ఓ పెద్ద అనుభూతి

తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన చిత్రం 'మిరాయ్' రితికానాయక్ కథానాయిక. మంచు మనోజ్ ముఖ్యభూమిక పోషించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబందం ప్రచారాన్ని ముమ్మరం చేసింది. తాజాగా ఇందులోని ట్రైన్ సీక్వెన్స్‌ను వివరిస్తూ ఓ బీటీఎస్ వీడియో విడుదల చేసింది. ఈ సీక్వెన్స్ సినిమాలో పెద్ద ఛాలెంజ్ అని.. కథను మలుపుతిప్పే సన్నివేశం అని టీమ్ పేర్కొంది. తేజ రిస్క్ చేసి ఇందులో నటించారని చిత్రబృందం తెలిపింది. ఇదిలావుంటే తన చిన్నప్పుడు మెగాస్టార్ చిరంజీవితో కలిసి నటించినా.. మరోసారి ఆయనతో సినిమా చేయాలనుందని నటుడు తేజ సజ్జా తెలిపారు. అవకాశం వస్తే చిరుతో మల్టీస్టారర్ మూవీ చేస్తానన్నారు. తేజ హీరోగా కార్తిక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రం 'మిరాయ్' చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తేజ సమాధానమిచ్చారు.






## మెగాస్టార్‌ను కలుసుకున్న పూరిసేతుపతి బృందం

అగ్ర దర్శకుడు పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందుతున్న తాజా ప్రాజెక్ట్ 'పూరి సేతుపతి'. విజయ్ సేతుపతి హీరోగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌లో టబు హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటు-ండగా.. తాజాగా ఈ చిత్రయూనిట్ మెగాస్టార్ చిరంజీవిని కలుసుకుంది. మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం అనిల్ రావిపూడితో కలిసి మన శంకరవరప్రసాద్ గారు అనే సినిమాను తెరకెక్కిస్తు న్నాడు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతుండగా.. ఈ సినిమా పక్కనే షూటింగ్ జరుపుకుంటు-న్న 'పూరి సేతుపతి' టీ-మ్ చిరుని కలుసుకుని ఆశీస్సులు తీసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోను చిత్రబృందం ఎక్స్ వేదికగా పంచుకుంది. ఇందులో నటు-లు చిరంజీవితో పాటు- విజయ్ సేతుపతి, టబు, నయనతార, ఛార్మీ తదితరులు ఉన్నారు.

## కిష్కింధపురి నచ్చకుంటే చిత్రసీమ వదిలేస్తా

### హీరో బెల్లంకొండ శ్రీనివాస్ గట్టి నమ్మకం

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా వస్తున్న చిత్రం కిష్కింధపురి. కౌశిక్ పెగల్లపాటి దర్శకుడు. షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ జానర్ లో వస్తున్న ఈ సినిమా -ట్రైలర్ కు మంచి స్పందన లభించింది. భైరవం తర్వాత వస్తున్న ఈ సినిమాపై బెల్లం కొండ చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. ఈ నెల 12న ఈ సినిమా వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతుంది. కాగా ఈ సినిమాను భారీ స్థాయిలో ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో బెల్లం కొండా మాట్లాడుతూ ' సినిమా అంటే రెండున్నర గంటలు ఆడియెన్స్ ని ఎంట్టంల్గ÷న్ చేయడం. థియేటర్ లో కూర్చున్నపుడు ప్రేక్షకుడు బోర్ ఫిల్ అయి మొబైల్ చూడకుంటే ఆ సినిమా హిట్. నేను కాన్ఫిడెంట్ గా చెప్తున్న కిష్కిందపురి సినిమా స్టార్ట్ అయిన పది నిమిషాల తర్వాత ఆడియెన్స్ ఫోన్ చూడరు. ఒకవేళ అలా ఎవరైనా చూస్తే నేను అసలు ఇంకా సినిమాలు చేయను ఇండస్ట్రీ వదిలి వెళ్తాను. ఈ సినిమా అంత బాగుంటు-ంది. ఇది నేను ఛాలెంజ్ చేసి చెప్తున్నా. ఈ సినిమా కథపై నమ్మకంతో చెప్తున్న. కథ పరంగా, సౌండింగ్ పరంగా ఈ సినిమా చాలా బాగుంటుంది. ఆ నమ్మకంతో చెప్తున్న కిష్కింధపురి మిమ్మల్ని తప్పకుండా ఆకట్టుకుంటుంది' అని అన్నారు. బెల్లం కొండా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. మరి బెల్లం స్టార్ మాటలు ఎంతవరకు నిజమవుతాయో రెండు రోజుల్లో తెలుస్తుంది.




## కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శి

### చిత్ర విజయంతో సూపర్ ఫీమేల్ హీరోగా ప్రశంసలు




'లోక చాప్టర్ 1: చంద్ర' తెలుగులో కొత్త లోకగా విడుదలై మంచి ఆదరణ తెచ్చుకుంది. ఇప్పటికే 200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రంతో థియేటర్లలో కల్యాణి ప్రియదర్శన్ సందడి చేస్తున్నారు. మలయాళ హీరో దుల్కర్ సల్మాన్ నిర్మించిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంటూ రూ.కోట్లు- వసూలు చేస్తోంది. దీనిపై కల్యాణి ప్రియదర్శన్ ఆనందం వ్యక్తంచేశారు. దేశంలోనే మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమాలో నటించడం గర్వంగా ఉందన్నారు. మలయాళంలో 'లోక చాప్టర్ 1: చంద్ర' భారీ విజయం సాధించిన దగ్గర నుంచి అందరూ నన్ను ఫీమేల్ సూపర్ హీరో అని పిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేసింది. నా ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఈ సినిమా విజయం సాధించడానికి నాతో పాటు- మా టీమ్‌లోని వారంతా కష్టపడ్డారు. ఈ సక్సెస్ క్రెడిట్ వాళ్లకు కూడా వెళ్తుంది. నేను ఈ చిత్రానికి సైన్ చేసినప్పుడు ఇంత విజయం సాధిస్తుందని ఊహించలేదు. మంచి కథలో భాగం కావాలని మాత్రమే ఆలోచించాను. చిత్రీకరణ చేసే సమయంలోనే ఇది కచ్చితంగా విజయం సాధిస్తుందని అర్థమైంది. ఈ సినిమా మొత్తాన్ని నేను భుజాలపై వేసుకొని మోసానంటూ ప్రేక్షకులు నన్ను అభినందిస్తున్నారు. కానీ, మా టీమ్‌లో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రతిఒక్కరూ దీనికోసం కష్టపడ్డారు. 'లోక చాప్టర్ 1: చంద్ర' మొదటి ఫీమేల్ సూపర్ హీరో సినిమా కావడం వల్ల ఎంతోమంది స్ఫూర్తి పొందుతున్నారు. హీరోయిన్స్ కూడా ఎలాంటి పాత్రల్లోనైనా చేయగలరు అని అందరికీ నమ్మకం కలిగిందని కల్యాణి ప్రియదర్శన్ చెప్పారు. డామినిక్ అరుణ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దుల్కర్ దీన్ని రూ.30 కోట్లతో నిర్మించగా.. ఇప్పటివరకూ రూ.200కోట్లు వసూలు చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ పోస్టర్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా అత్యధిక వసూలు సాధించిన నాలుగో మలయాళ చిత్రంగా నిలిచిందని పేర్కొంది.


## పండంటి బిడ్డకు జన్మనిచ్చిన లావణ్య త్రిపాఠి

నటుడు వరుణ్ తేజ్,లావణ్య త్రిపాఠి దంపతులు తల్లిదండ్రులు అయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. తాము తల్లిదండ్రులం కానున్నట్లు- వరుణ్ తేజ్ మేలో సోషల్ మీడియా వేదికగా తెలిపారు. 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించనున్నాను. కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌తో శుభవార్తను పంచుకున్నారు. తాజాగా వీరికి బాబు పుట్టడంతో మెగా ఇంట్లో సందడి వాతావరణం నెలకొంది. సెలబ్రిటీ-లు ఈ జంటకు విషెస్ చెబుతున్నారు. లావణ్య త్రిపాఠిని వరుణ్ తేజ్ ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. 2017లో 'మిస్టర్' సినిమా కోసం వరుణ్ – లావణ్య తొలిసారి కలిసి నటించారు. అప్పుడే ఇద్దరూ మంచి స్నేహితులయ్యారు. 2023 నవంబర్ 1న ఇటలీలోని టస్కానీ వేదికగా వీరిద్దరూ వివాహబంధంతో ఒక్కటయ్యారు.



## ఆసక్తి రేపుతున్న భద్రకాళి ట్రైలర్.. ఆకట్టుకుంటున్న సంభాషణలు


తెలుగు ప్రేక్షకులను బిచ్చగాడు సినిమాతో అలరించిన విజయ్ ఆంటోని చివరిగా మార్గన్ చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో 'భద్రకాళి' వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న రిలీజ్ కానుందని మేకర్స్ అనౌన్స్ చేశారు.




## వివాదంలో నయనతార డాక్యుమెంటరీ

### చంద్రముఖి క్లిప్స్ వాడకంపై మద్రాస్ హైకోర్టు నోటీసులు

లేడి సూపర్‌స్టార్ నయనతార మరోసారి వివాదంలో చిక్కుకుంది. ఆమె నటించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీటేల్ ' ఇప్పటికే పలు వివాదాలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. తమ అనుమతి లేకుండా 'నానుమ్ రౌడీ దాన్' సినిమా క్లిప్‌లను ఉపయోగించారని ఆ సినిమా నిర్మాత ధనుష్ అప్పట్లో నయనతారపై రూ. 10 కోట్ల పరువు నష్టం దావా వేశాడు. అయితే ఈ వివాదం ముగియకముందే తాజాగా మరో కేసులో ఇరుక్కుంది నయన్. ఈ డాక్యుమెంటరీలో తమ అనుమతి లేకుండా 'చంద్రముఖి' సినిమాలోని క్లిప్‌లను ఉపయోగించారంటూ 'ఏపీ ఇంటర్నేషనల్' అనే సంస్థ మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. చంద్రముఖి' సినిమా హక్కులు తమ వద్ద ఉన్నాయని, తమ అనుమతి లేకుండా డాక్యుమెంటరీలో ఆ సినిమా క్లిప్‌లను వాడారని పిటిషనర్లు పేర్కొన్నారు. దీనిపై నయనతార, నెట్‌ఫ్లిక్స్‌కు రూ. 5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అయితే ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ వివాదంపై సమాధానం ఇవ్వాలని నయనతార, నెట్‌ఫ్లిక్స్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై అక్టోబర్ 6 లోపు స్పష్టత ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. కాగా ఈ రెండు వివాదాలతో నయనతార డాక్యుమెంటరీ ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. తమ అనుమతి లేకుండా ఆ డాక్యుమెంటరీలో 'చంద్రముఖి' సన్నివేశాలు ప్రదర్శించడంపై నిర్మాణ సంస్థ 'ఏబీ ఇంటర్నేషనల్' మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్ బుధవారం మరోసారి విచారణకు వచ్చింది. దీనిపై అక్టోబరు 6లోపు సమాధానమివ్వాలని డాక్యుమెంటరీని నిర్మించిన 'టార్క్ స్టూడియోస్'కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఆ సన్నివేశాలను తొలగించాలని, రూ.5 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని ఇప్పటికే నోటీసులు జారీ చేసినా తమ కంటెంట్‌తో డాక్యుమెంటరీ ప్రసారం అవుతూనే ఉందని ఏబీ ఇంటర్నేషనల్ పిటిషన్‌లో పేర్కొంది.






# ఆర్మీ గుప్పట్లోకి నేపాల్ పాలన

**- రాజ్యాంగాన్ని తిరగారాయాలంటున్న జెన్ జడ్**

**- సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేసిన భారత్**



**ఖాట్మండ్,సెప్టెంబర్10( వెలుతురు):**
హిమాలయ హిందూ దేశం ఆర్మీ చేతుల్లోకి వెళ్లింది. ఆర్మీ కంట్రోల్ చేసేందుకు అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. జెన్-జడ్ ఆగ్రహంతో అల్లకల్లోలమైన నేపాల్‌లో పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చేందుకు ఆ దేశ ఆర్మీ రంగంలోకి దిగింది. కర్ఫ్యూ ప్రకటించింది. మరోవైపు, నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్నిరసనకారుల బృందంతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో యువ ఆందోళనకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని తిరిగిరాయాలని డిమాండ్ చేశారు. ఈ యువతరంగం నేపాల్ పాలనలో సమూల మార్పులు ఆశిస్తోంది. దానికి తగ్గట్టుగా కొన్ని డిమాండ్లను ముందుంచింది. ఈ ఉద్యమం ఒక పార్టీ, ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం ఒక జనరేషన్, దేశ భవిష్యత్తు కోసం. కొత్త రాజకీయ వ్యవస్థ ఆధారంగానే శాంతి నెలకొంటుంది. అధ్యక్షుడు, నేపాల్ సైన్యం మా ప్రతిపాదనలను సానుకూలంగా అమలుచేస్తుందని భావిస్తున్నామని ఓ ప్రకటనలో వారు పేర్కొన్నారు. ప్రస్తుత రాజ్యాంగాన్ని తిరిగి రాయాలని, మూడు దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు సాగించిన అవినీతిపై దర్యాప్తు జరపాలని కోరుతున్నారు. అలాగే ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అమరులుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. నిరుద్యోగాన్ని పారదోలేందుకు, వలసలు అరికట్టేందుకు, సామాజిక అన్యాయాన్ని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వీరి బృందం ఆర్మీ ప్రతినిధులతో కలిసి అధ్యక్షుడిని కలవనుంది. ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోన్న భారత్.. సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసింది. సామాజిక మాధ్యమాలపై నేపాల్ ప్రభుత్వం నిషేధం విధించడంతో ఒక్కసారిగా పెల్లుబికిన ఆందోళనల తీవ్రతకు కేపీ శర్మ ఓలీ ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. దాంతో తదుపరి ప్రభుత్వం ఏర్పాటయ్యేవరకు పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆర్మీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్రమంలో సైనికులు రాజధాని కాఠ్‌మాండూ వీధుల్లో పహారా కాస్తున్నారు. ప్రజలంతా ఇళ్లల్లోనే ఉండాలని కోరారు. నిరసనకారులు చర్చలకు రావాలని చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ అశోక్ రాజ్ సిగ్దెల్ పిలుపునిచ్చారు. ఈ కర్ఫ్యూ వేళ.. విధ్వంసం, దోపిడీ, దాడులు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నేపాల్ ను ఆనుకొని ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో మన దేశం భద్రతను పెంచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సరిహద్దు జిల్లాల్లో మార్కెట్లు-మూగబోయాయి. తమ రోజువారీ జీవనానికి ఆటంకం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# కనిపించకుండా పోయిన మాజీ ప్రధాని ఓలి

**- రాజీనామా చేసిన ఓలి ఆచూకీ తెలియదన్న ఆర్మీ**



**ఖాట్మండ్,సెప్టెంబర్10( వెలుతురు):**
జెన్-జెడ్ ఉద్యమానికి తలొగ్గి నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి రాజీనామా చేశాక, 24 గంటలు గడుస్తున్నా ఓలి ఆచూకీ మాత్రం ఇప్పటి వరకు లభించలేదు. ఆయనను లక్ష్యంగా చేసుకుని నిరసనకారులు ఏమైనా దాడి చేశారా, లేదంటే దుబాయ్‌కి పారిపోయారా? అన్నది ఇంకా తెలియలేదు. దీనిపై సైన్యం కూడా స్పష్టత ఇవ్వలేదు. ఓలి సమాచారం తమకు కూడా తెలియదని సైన్యం వెల్లడించింది. దీంతో ఆయన ఎక్కడ ఉన్నారన్న దానిపై సందిగ్ధం నెలకొంది. క్షేమంగానే ఉన్నారా? లేదంటే దుబాయ్ వెళ్లిపోయారా అన్న చర్చ నడుస్తోంది. అయితే ఓలి రాజీనామా చేశాక అజ్ఞాతంలోకి వెళ్లారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే భద్రతా కారణాల దృష్ట్యా నేపాల్ సైన్యం ఓలిని తన ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చిందని ఖాట్మండు నుంచి నివేదికలు అందాయి. కానీ ఆయన ఎక్కడున్నారన్న విషయం మాత్రం వెల్లడించలేదు. అయితే ఓలి మయన్మార్ రాజధాని నేపిడాకు పారిపోయినట్లు మరిన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఇవన్నీ పుకార్లేనని సైన్యం కొట్టిపారేస్తోంది. సైన్యం ఇంకా అధికారింగా నిర్ధారించలేదు. కేపీ శర్మ ఓలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం రణరంగంగా మారింది. సోమ, మంగళవారాల్లో జరిగిన విధ్వంసానికి నేపాల్ రాజధాని ఖాట్మండు అతలాకుతలం అయిపోయింది. ప్రభుత్వ భవనాలు, కార్లు, ఆస్తులను నిరసనకారులు ధ్వంసం చేశారు. ఇక మాజీ ప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ సజీవ దహనం అయ్యారు. ఇక మంత్రులనైతే పరిగెత్తించి కొట్టారు. ఇక పరిస్థితులు చేదాటిపోవడంతో కేపీ శర్మ ఓలి(73) ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేశారు. అనంతరం సైన్యం పరిపాలనను అదుపులోకి తీసుకుంది. కర్ఫ్యూ సెప్టెంబర్ 11, సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటుందని సైన్యం వెల్లడించింది. ఇక దోపిడీ, అల్లర్లకు పాల్పడుతున్న 26 మందిని అరెస్ట్ చేసినట్లు- సైన్యం ప్రకటించింది. నిరసనల పేరుతో నేర కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. కొందరు లైంగిక దాడులకు కూడా పాల్పడుతున్నారని వివరించింది. దయచేసి పౌరులంతా సహకరించాలని సైన్యం ఒక ప్రకటనలో కోరింది.

# నేపాల్‌లో చిక్కుకున్న భారత పర్యాటకులు

**- పర్యాటకులను కూడా వదలని ఆందోళనకారులు**

**ఖాట్మండ్,సెప్టెంబర్10( వెలుతురు):**
నేపాల్‌లో జెన్-జడ్ నిరసనలు హింసాత్మక పరిస్థితులను సృష్టించాయి. ప్రభుత్వ, ప్రైవేటు- ఆస్తులకు ఆందోళనకారులు నిప్పటించారు. పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్ పైనా వారు దాడికి దిగారు. దాంతో అందులో బస చేస్తోన్న భారత పర్యాటకురాలు ఉపాసన గిల్ తనకు సహాయం చేయాలంటూ భారత ప్రభుత్వానికి మొరపెట్టుకున్నారు. దానికి సంబంధించిన వీడియో ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఉపాసన గిల్ వాలీబాల్ లీగ్ కోసం నేపాల్ వచ్చారు. నిరసనలతో పొఖారా ప్రాంతంలో ఉన్న హోటల్‌లో చిక్కుకుపోయాను. తొలుత నేను బస చేసిన హోటల్‌కు నిప్పంటించారు. నా వస్తువులన్నీ అందులోనే ఉండిపోయాయి. దాడి సమయంలో నేను స్పాలో ఉన్నాను. కొందరు నిరసనకారులు పెద్దపెద్ద కర్రలతో నా వెనకే దూసుకొచ్చారని గిల్ వాపోయారు. వారినుంచి ఎలాగోలా ప్రాణాలు కాపాడుకున్న ఆమె.. సహాయం కోసం భారత ప్రభుత్వాన్ని అర్థించారు. ప్రస్తుతం పరిస్థితులు ఏమాత్రం బాగా లేవని, రోడ్డుపై ఎక్కడ చూసినా మంటలే కనిపిస్తున్నాయని వెల్లడించారు. వారు పర్యాటకులను కూడా వదలడం లేదు. ఎలాంటి ఆలోచన లేకుండా ప్రతిదీ



తగలబెడుతున్నారు. పరిస్థితి ఎలా ఉంటుందో తెలియడం లేదు. నాతోపాటు- చాలామంది సహాయం కోసం ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఇక ఇప్పటికే నేపాల్ లో ఉన్న భారతీయులను స్వదేశానికి రప్పించేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అక్కడి రాయబార కార్యాలయం హెల్ప్‌లైన్ నంబర్లను వెల్లడించింది. అలాగే పరిస్థితులు చక్కబడేవరకు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించింది. ప్రస్తుతం ఉన్నచోటే ఉండాలని, వీధుల్లోకి రావొద్దని హెచ్చరించింది. ఎప్పటికప్పుడు స్థానిక యంత్రాంగం ఇచ్చే సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని కోరింది. నేపాల్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొనౌలీ ప్రాంతం మీదుగా భారతీయ పర్యాటకులు తిరిగి స్వదేశానికి వస్తున్నారు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో వారంతా తమ పర్యటనను అర్ధంతరంగా ముగించుకొన్నారు. ఇదిలాఉంటే.. చర్చల ద్వారా శాంతియుత పరిష్కారానికి కృషి చేయాలని అధ్యక్షుడు, ఆర్మీ నిరసనకారులను కోరింది. ప్రస్తుతం అక్కడ ఆర్మీ కర్ఫ్యూ ప్రకటించింది. నేపాల్ వెంబడి ఉన్న సరిహద్దు ప్రాంతాల్లో భారత్ భద్రతను కట్టుదిట్టం చేసింది.

# ట్రంప్ సుంకాలతో ఎదురుదెబ్బలు

**- అమెరికన్ వ్యాపారవేత్తల ఆందోళన**

**వాషింగ్టన్,సెప్టెంబర్10( వెలుతురు):**
ఆదాయం పెంచుకోవడానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇతర దేశాలపై కొరడా ఝులిపిస్తే.. ఆ దెబ్బ అమెరికా కంపెనీలకే తగులుతోంది. దీంతో అక్కడి వ్యాపార కంపెనీలు లబోదిబోమంటున్నాయి. ఇది అమెరికాకు మేలు చేసేదెల ఉన్నా, ముందుగా తమ ఉనికికే ప్రమాదంగా మారిందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. అగ్రరాజ్యానికి చెందిన మెజారిటీ- కంపెనీలు చైనా నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుండటమే అందుకు కారణం. చైనా నుంచి అత్యధిక సుంకాలు వసూలు చేయాలని వాషింగ్టన్ భావించగా.. బీజింగ్ కూడా తాము తక్కువ తినలేదని ప్రతీకార సుంకాలు విధించింది. దీంతో అమెరికా కంపెనీలే ఎక్కువగా నష్టపోనున్నాయని షాంఘైలోని అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన సర్వేలో తేలింది. ఈ సర్వేలో మొత్తం 254 కంపెనీల్లో మూడోవంతు పాల్గొన్నాయి. చైనాలో కొత్త సుంకాల వల్ల తాము అంచనా వేసిన ఆదాయం తగ్గుతుందని అవి పేర్కొన్నాయి. అయితే, బ్యాంకింగ్, కొన్నిరకాల ఇతర పరిశ్రమలు అమెరికా(ఛాఆ)కు ఎటు-వంటి ఎగుమతులు, దిగుమతులు చేయడం లేదు. ఇలాంటి కంపెనీలు దాదాపు




మూడింట ఒక వంతు ఉన్నాయని తెలిసింది. వీటిపై మాత్రమే టారిఫ్‌ల భారం ఉండదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా దిగుమతులపై తొలుత అదనంగా 30 శాతం సుంకాలు విధించారు. తర్వాత వాటిని 145 శాతానికి పెంచారు. దీనిపై డ్రాగన్ కూడా దీటుగా స్పందించడంతో పరస్పర సుంకాలపై వెనక్కి తగ్గాలని ఇరు దేశాధినేతలు మేలో నిర్ణయించుకున్నారు. దీంతో చైనా 10 శాతం సుంకాలతో సరిపెట్టింది. నూతన టారిఫ్‌ల ప్రభావం చైనా నుంచి అమెరికాకు ఎగుమతులు చేసే కంపెనీలు, అగ్రరాజ్యం నుంచి కొన్ని రకాల ముడిసరకు దిగుమతి చేసుకొనే కంపెనీలపై పడింది. వీటిలో ముఖ్యంగా రసాయన కంపెనీలు ఉన్నాయని షాంఘై ఛాంబర్ లీడర్స్ తెలిపారు. సుంకాలు మా కార్యకలాపాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆ బృంద అధ్యక్షుడు పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికా, చైనాల మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్నాయి. సుంకాలు, ఇతర అంశాలపై ఏవిధంగా ముందుకెళ్తున్నారనే విషయంపై స్పష్టత రావడం లేదు. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాల్సిన కంపెనీలకు ఈ అనిశ్చితి ఒక సవాలుగా మారిందని జెంగ్ వ్యాఖ్యానించారు. ఎమర్జెన్సీ చట్టాల ఆధారంగా సుంకాలు విధిస్తున్నారని, అవి చెల్లుబాటు కావని ఇప్పటికే పలు కోర్టులు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు వ్యతిరేకంగా తీర్పునిచ్చాయి. ఈ తీర్పులపై ట్రంప్ యంత్రాంగం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

# మెల్లగా స్వరం మారుస్తున్న ట్రంప్

**- భారత్‌తో సుంకాలపై చర్చిస్తామని సూచన**

**వాషింగ్టన్,సెప్టెంబర్10( వెలుతురు):**
సుంకాలకు సంబంధించి ఇటీవలి వరకు భారత్‌పై ఘాటు- వ్యాఖ్యలు చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం రోజురోజుకు మారుతోంది. ఆయన మళ్లీ భారత్‌కు చేరువ కావాలని తపిస్తున్నారు. తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన పరిపాలన విభాగం ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈ అంశంపై తన మిత్రుడైన భారత ప్రధాని మోదీతో వచ్చే కొన్ని వారాల్లోనే మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తెలిపారు. ఈ చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు- వెల్లడించారు. రష్యా నుంచి అధికస్థాయిలో భారత్ చమురును దిగుమతి చేసుకొని విదేశాలకు అమ్ముతూ ఇటీవలి వరకు ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సుకు ఇటీ-వల హాజరైన ప్రధాని మోదీ అక్కడ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ద్వైపాక్షిక భేటీ-లు నిర్వహించారు. ఈ భేటీ- అనంతరం చైనా చీకటి



వలయంలో భారత్ చిక్కుకున్నట్లు- ట్రంప్ విమర్శలు గుప్పించారు. అనంతరం కొన్ని గంటల్లోనే తన స్వరం మార్చారు. భారత్, అమెరికా మధ్య బంధం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దాని గురించి ఆందోళన చెందనక్కర్లేదని తెలిపారు. ప్రధాని మోదీని ప్రశంసలతో ముంచెత్తారు. మోదీ గొప్ప ప్రధానమంత్రి అని కొనియాడారు. మోదీకి తానెప్పుడూ స్నేహితుడినన్నారు.

## బంగారం ధరలు మరింత పైపైకి

**న్యూఢిల్లీ,సెప్టెంబర్10( వెలుతురు):**
బంగారం కొనాలనుకునే వారికి వరుసగా షాక్ తగులుతోంది. బంగారం ధర ఆల్-టైమ్ గరిష్టానికి చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గ చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 10, 300కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 01, 100కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు- 10 గ్రాములకు రూ. 1, 10, 450కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 01, 260కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 10, 300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు- రూ. 1, 01, 100కి చేరింది. వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లలో స్వల్ప మార్పులు ఉన్నా పెద్దగా తేడాలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# నేపాల్‌లో చిక్కుకున్న వారి కోసం ఆరా

**- అధికారులతో సమీక్షించిన మంత్రి లోకేశ్**

**-అనంత పర్యటన రద్దు చేసుకుని ఇక్కడే మకాం**

**అమరావతి,సెప్టెంబర్10( వెలుతురు):**
మంత్రి నారా లోకేశ్ అనంతపురం పర్యటన రద్దయ్యింది. నేపాల్‌లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఆంధ్రులను సురక్షితంగా ఏపీకి తీసుకురావడంపై దృష్టి సారించడంతో తన పర్యటనను రద్దు చేసుకున్నారు. అనంతపురంలో సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభను నిర్వహిస్తున్నారు. ఈ సభకు ఏపీ సీఎం చంద్రబాబు హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో నారా లోకేశ్ కూడా ఈ సభ కోసం అనంతపురం వెళ్లాల్సి ఉంది. కానీ నేపాల్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అక్కడ ఉన్న ఏపీవాసులను రాష్ట్రానికి తీసుకురావడంపై నారా లోకేశ్ దృష్టిపెట్టారు. ఈ క్రమంలోనే అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని అమరావతి సచివాలయంలోని రియల్ -టైమ్ గవర్నెన్స్ సెంటర్‌కు ఆయన వెళ్లారు. అందులో ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక వార్ రూమ్‌లో సంబంధిత ఆర్టీజీఎస్ అధికారులతో కలిసి నారా లోకేశ్ సమన్వయం చేస్తున్నారు. ప్రత్యేక కాల్ సెంటర్, వాట్సాప్



నంబర్ ఏర్పాటు- చేసి పరిస్థితిని, నేపాల్‌లో చిక్కుకున్న వారి వివరాలను సేకరించ నున్నారు. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం సహకారంతో వారిని తక్షణమే రాష్ట్రానికి తీసుకురానున్నారు. మంగళగిరి వాసులు నేపాల్ రాజధాని ఖాట్మండులో చిక్కుకుపోయిన ఘటనపై స్పందించారు. ప్రస్తుతం పశుపతి ఫ్రంట్ హోటల్‌లో 8 మంది మంగళగిరి వాసులు తలదాచుకుని ఉన్నారు. బాధితులు మాచర్ల హేమసుందర్ రావు, దామర్ల నాగలక్ష్మితో మంత్రి నారా లోకేష్ వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. బాధితులు తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేసినట్లు- తెలిపారు. ప్రస్తుతం వారి వద్ద మరో 40 మంది తెలుగువాసులు కూడా తలదాచుకున్నారని తెలిపారు. ఈ విషయమై.. ఖాట్మండు ఎయిర్ పోర్టుకు కిలోమీటర్ల దూరంలోనే మీరు తలదాచుకున్న హోటల్ ఉంది. ఆందోళన చెందవద్దు, తాము క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంగళగిరివాసులతో పాటు- రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కూడా టచ్‌లో ఉంటారని లోకేష్ తెలిపారు. ఈ కేసుపై ఎపి భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేష్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మిలతో కలిసి మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. మొత్తం 241 మంది తెలుగు వాసులు నేపాల్‌లో చిక్కుకుపోయారని అధికారులు మంత్రి లోకేష్‌కు వివరించారు. ఇందుకు సంబంధించి నేరుగా భారత విదేశాంగ శాఖ అధికారులతో సంప్రదింపులు కొనసాగుతున్నాయి. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సాధ్యమైనంత త్వరగా నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను రక్షించి రాష్ట్రానికి తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com